ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ బుధవారం । 24 సెప్టెంబర్ 2025 । ■ 13 పేజీలు

ఎన్నికల హామీలను

## అమలు చేస్తున్నాం

2లో



- అర్హులైన ప్రతీ లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు..
- బీఆర్ఎస్ పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద



బ్రహ్మచారిణీగా

## సరస్వతీ అమ్మవారు

3లో



## ఆశలు ఆవిరి

# దిగుబడి.. దిగాలు!

- పత్తి రైతుకు కన్నీళ్లు ■ పంట దిగుబడిపై ప్రభావం
- ఆందోళన చెందుతున్న పత్తి , సోయా రైతులు
- అధిక వర్షాలతో రాలుతున్న పూత, కాయలు
- పెట్టుబడులు రాని దుస్థితిలో పంటలు..
- మద్దతు ధర ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- దళారుల ప్రమేయంతో నష్టపోతున్న రైతులు
- దీపావళి నుంచి భారీగా కొనుగోలుకు ఏర్పాట్లు
- ఉమ్మడి జిల్లాలో 27 సీసీఐ కేంద్రాలు..
- ఏర్పాట్లపై నేడు కలెక్టర్ నేతృత్వంలో సమావేశం

పుడమి తల్లిని నమ్ముకున్న రైతులకు కష్టాలు తప్పడంలేదు. ఒడిదుడుకులతో ప్రారంభమైన ఖరీఫ్ సాగు ముందుకు సాగడంలేదు. పెట్టుబడికి చేసిన అప్పులు తలకు మించిన భారంగా మారి అన్నదాతలపై ఆర్థికభారం మరింత పెరగనుంది. జిల్లాలో తీవ్ర అతివృష్టితో పత్తి ఎదుగుదల నిలిచిపోయింది. నెలన్నర నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా పూత, కాత ఆశించిన స్థాయిలో రాలేదు. విరామం లేకుండా 50 రోజులుగా కురుస్తూనే ఉండగా ఎదుగుదల పూర్తిగా నిలిచిపోయింది. గతేడాది ఇప్పటివరకు చెట్టుకు 30 నుంచి 40 వరకు కాయలు కాశాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 10 కాయలు కూడా లేక దిగుబడుపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా ఈ యేడాది పత్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు సీసీఐ 27 కేంద్రాలను ఏర్పాటు చేసింది. మార్గదర్శకాలు, కేంద్రాల ఏర్పాటు, సౌకర్యాలు, తదితర వాటిపై నేడు జిల్లా కలెక్టర్ రాజర్షి షా నేతృత్వంలో సమావేశం జరగనుంది.

*-ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి*

13




ఐటీడీఏ కార్యాలయ భవన నిర్మాణానికి..

## రూ.15 కోట్లు మంజూరు

శిథిలావస్థకు చేరిన ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ భవన పునర్నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశారు. ప్రభుత్వం ప్రతిపాదనలు ఆమోదించి ఐటీడీఏ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన మంజూరీ జారీ చేసింది. నాలుగు దశబ్దాల క్రితం నిర్మించిన ఐటీడీఏ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందులు ఎదురుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని గిరిజనుల సంక్షేమం కోసం ఐటీడీఏ ద్వారా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయి. కార్యాలయానికి కొత్త భవన నిర్మానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కృషికి సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

సీజనల్ వ్యాధులపై

## అప్రమత్తంగా ఉండాలి

- మెరుగైన వైద్యం అందించాలి
- డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్..
- అంకోలి పీహెచ్‌సీలో తనిఖీ

జిల్లాలో స్వస్థ నారి స్వసక్త పరివార్ అభియాన్, ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు అయ్యేలా ప్రత్యేకంగా దృష్టి సారించాలని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంఅండ్‌హెచ్‌వో నరేందర్ రాథోడ్‌తో కలిసి పరిశీలించారు.





8

## లాభాల వాటా సీఎం బిక్షం వేసినట్లు ఉంది

- గ్రాస్ ప్రాఫిట్‌లో కార్మికుల వాటా ఇవ్వాలి
- సంస్థ దివాలకు కాంగ్రెస్సే కారణం..
- మంచిర్యాలలో గూండాయిజం పెరిగింది
- సమయం, అవసరాన్నిబట్టి జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటిస్తాం..
- జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

సింగరేణి లాభాల వాటాను కార్మికులకు మొత్తం గ్రాస్ ప్రాఫిట్‌పై ఇవ్వాల్సిందని, సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికుల వాటా ముందుగా పక్కకు పెట్టి తరువాత అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించాల్సిందని ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో మంగళవారం జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొనేందుకు శ్రీరాంపూర్‌కు వచ్చిన కవిత మహిళలతో కలిసి బతుకమ్మను పేర్చారు.



గంజాయి నిర్మూలనకు..

## ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

- మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలి
- వీపీఓ విధానాన్ని అమలు చేయాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నిర్మల్ కలెక్టరేట్‌లో..

## బతుకమ్మ వేడుకలు

- సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ..
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- ఉద్యోగులతో కలిసి ఆడిపాడిన కలెక్టర్



# ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

- ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం..
- మెప్మా నూతన భవన ప్రారంభం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద







**మందమర్రి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేద ప్రజలకు గూడు కల్పించే ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున కేటాయించి అర్హత గల లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హత కలిగి ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. గత 10 సంవత్సరాలలో అందని రేషన్ కార్డులను అర్హత గల ప్రతి ఒక్కరికి అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. సన్న బియ్యం పంపిణీ కొరకు 9 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. నూతన గనుల ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించడం జరిగిందని, 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అమృత్ పథకం ద్వారా మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టపరిచే చర్యలలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించి, దాదాపు 10 వేల మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ విద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు.

అనంతరం మండలంలోని 82 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 6 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో నూతనంగా పునరుద్ధరించిన మెప్మా కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యాలయం 567 స్వయం సహాయక సంఘాలలోని 5 వేల 948 మంది మహిళా సభ్యులు సమావేశాలు, బ్యాంకు సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదుపాయం కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. క్యాతనపల్లి పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల రూపాయల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయండి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లాలోని క్రీడల శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధి, మత్స్య శాఖ, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి కోరారు. ఈ మేరకు హైదరాబాదులో మంగళవారం మంత్రిని కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలోని స్పోర్ట్స్ స్కూల్ నుఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేయాలని కోరారు. జిల్లాలో స్టేడియం ఉన్నా సిబ్బంది లేక క్రీడాకారులు ప్రతిభ ఉన్న ముందుకు వెళ్ళలేకపోతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీల జిల్లాగా పేరొందిన మా జిల్లాలో ఆటల పోటీల్లో ముందుండే యువకులు ఉన్న కోచులు లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఆయనకు తెలియజేశారు. అదేవిధంగా క్రికెట్ స్టేడియం నియమించాలని విజ్ఞప్తి చేశారు.

## 26న పోషకుల సమావేశం

**నిర్మల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 26న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరశురాం నాయక్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్లో అత్యుత్తమ మార్పు సాధించి మంచి ఫలితాలు తీసుకొచ్చేందుకు ప్రత్యేక కార్యదర్శులతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఆయా కళాశాలలో ప్రిన్సిపల్ సమక్షంలో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతి నివేదికలు కళాశాల అభివృద్ధిపై చర్చించడం జరుగుతుందన్నారు. సమావేశాలకు పోషకులు హాజరు కావాలన్నారు.

# గంజాయి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి







- మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలి
- వీపీఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలి
- రానున్న ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి
- నార్నూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**నార్నూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి పోలీసు సిబ్బంది కృషి చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ప్రజల్లో గంజాయి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గంజాయి రహిత జిల్లాగా నిర్మించడానికి ప్రతీ ఒక్కరి సహకారం ఎంతగానో అవసరమన్నారు. యుత గంజాయికి దూరంగా ఉండాలని గంజాయి పండించిన, సేవించిన, విక్రయించినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం నార్నూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రానున్న ఎన్నికలకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామస్థాయిలో వీపీవో విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, గ్రామాలలో జరిగే అసాంఘిక కార్యకలాపాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమాచారమైన క్షణాల వ్యవధిలో చేరుకునేలా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలని గ్రామాలను సందర్శిస్తూ యువతకు చదువు పట్ల, భవిష్యత్తు పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వెంటనే సమస్య పరిష్కారం దిశగా సిబ్బందిని కేటాయించి తగిన పరిష్కారం చూపించాలన్నారు పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని సూచించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలలో మండపాల వద్ద ఎలాంటి ఇవ్‌టీజింగ్ జరగకుండా మహిళలకు అండగా ఉండాలని, అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని తెలియజేయాలన్నారు. వాహనాల తనిఖీ నిర్వహిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్, నార్నూర్ సీఐ ప్రభాకర్, ఎస్సై అఖిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల అనుమతులు రద్దు చేయాలి




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలనీ ఏఐసీటీయూ, ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బెల్లంపల్లిలోని అసిస్టెంట్ లేబర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లేబర్ బోర్డు కార్మికులకు సంబంధించి యాక్సిడెంట్, నార్మల్ డెత్ లకు సంబంధించి ఎంక్వయిరీ (విచారణ) రిపోర్ట్ లేబర్ బోర్డులకు సబ్మిట్ చేయడానికి ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరగడమే కాకుండా అవినీతి జరిగే ఆస్కారం ఉందన్నారు. ప్రైవేట్ కంపెనీలకు సంబంధించి ఏజెంట్లు కార్మికులను ఇబ్బందులు పెడుతూ డబ్బులు వసూలు చేసే అవకాశాలున్నాయన్నారు. బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి రమేష్, షేక్ సర్వర్, పోచం, బాలయ్య, నవీన్, రాకేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

**జన్నారం, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ఇటీవల ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు జన్నారం మండలంలోని గ్రామాల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని, ఆయా గ్రామాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ ఉమర్ షరీఫ్‌కు వినతి పత్రం అందజేశారు. దసరా పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో ప్రత్యేకంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.





## పత్తి రైతుకు కన్నీళ్లు..

# పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం

- ఆందోళన చెందుతున్న పత్తి , సోయా రైతులు
- అధిక వర్షాలతో రాలుతున్న పూత, కాయలు
- పెట్టుబడులు రాని దుస్థితిలో పంటలు..

**ముథోల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ప్రతి సంవత్సరం అతివృష్టి, అన వృష్టి వల్ల రైతులు నష్ట పోతూనే ఉన్నారు. ఈఏడాది లోనైనా పంటలు బాగా పండి కష్టాలు తీరుతాయి అనుకున్న రైతులకు ప్రకృతి తీవ్ర నిరాశను కల్పించింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కొద్ది రోజుల్లో చేతుకు వస్తాయన్న సమయంలో భారీ వర్షాలు కురావడం తో పంటలు పూర్తిగా నీట మునిగిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రస్తుతం పంటలను చూస్తే పెట్టుబడులు కూడా వచ్చేట్లు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుభీర్ మండల వ్యాప్తంగా 50వేల788 ఎకరలో వివిధ పంటల సాగు భూమి ఉంది. ఇందులో పత్తి పంట24వేల 66ఎకరలు సోయా పంట 22వేల 855 ఎకరాలు, వారి 101ఎకరాలు , కంది 3 వేల ఎకరాలలో మిగితా పంటలు రైతులు తమ తమ పంట పొలాల్లో పంటలను సాగు చేశారు. ఈ సంవత్సరం మృగశిర కార్తెకు ముందే వర్షలు కురవడంతో ఎన్నో ఆశలతో రైతులు పంటలు సాగుచేశారు. విత్తనాలు విత్తినప్పటి నుండి సరైన సమయానికి వర్షాలు కురవడంతో పంటలు ఏపుగా పెరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. పంటలు కాయ, పుత దశలో మంచి వర్షాలు కురవడంతో ఈసారి దిగుబడులు వస్తాయన్న కొండంత ఆశ రైతుల ముఖాల్లో సంతోషం కనిపించింది. ఆ సంతోషం ఎక్కువ రోజులు నిలువలేదు. ఒక్కసారిగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురావడంతో మళ్ళీ రైతుల కంటిలో నీళ్లు మొదలయ్యాయి. సోయా పంట కోత దశలోనే వర్షాలు అధికంగా కురావడంతో పంట క్షేత్రాల్లో నీళ్లు నిల్వ ఉండి సోయా పంట పూర్తిగా తడిసి ముద్ద కావడంతో కాయల్లోనే గింజలకు మొలకలు వచ్చి కుళ్ళిపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పెట్టుబ డులు కూడా వచ్చేట్లు కనిపించకపోవడంతో రైతులు కంటితడి పెట్టు కుంటు న్నారు. వర్షాలు తగ్గు ముఖం పట్టకుంటే వచ్చే కాస్త గింజలు చేతికి వచ్చేట్లు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పత్తిలో చీడపీడలు...**

ఈ సారి పత్తి పంట ఆశాజనకంగా ఉంది. కానీ అధిక వర్షాలు కురిసిన ఓట పంటను చీడ, పీడలు ఆశిస్తున్నాయి. ఆరు గాలం కష్టపడి పంటలు పండిస్తున్న రైతులకు ఎప్పటికీ కష్టమే. వర్షాకాలం ప్రారంభంలో ఎంతో ఆశలతో పత్తి పంటకు రైతులు సాగుకు శ్రీకారం చు ట్టారు. ఈ క్రమంలో మొదట్లో పత్తి పంటకు అను కూలంగా వర్షాలు కురియడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల వర్షాలు భారీగా కురుస్తుండడంతో పత్తి పంట కొన్ని చోట్ల చూడడానికి చక్కగా, ఏపుగా కన్పిస్తున్నా పూత కాయ, లేక పోవడం, మరి కొన్ని చోట్ల పత్తి పంట ఎదగకపోవడంతో రైతన్నల్లో కలవరం మొదలైంది. దీనికి తోడు అధిక వర్షాల కారణంగా తేమ శాతం అధికంగా మొక్కకు చేరడంతో తెగుళ్ల బెడద మొదలైంది. పత్తి మొక్కను తెగుళ్ళ, పురుగు లు, తెల్ల, పచ్చ దోమ వెంటాడుతుండడంతో పూత, కాయలు రావడం లేదు. దీంతో రైతులు పంటలు కాపాడుకునేందుకు తంటాలు పడుతున్నారు. నాలుగేళ్లుగా పత్తి సాగు చేసిన రైతులకు కొంత మేర మద్దతు ధర లభించింది. దీంతో ఈ ఏడాది కూడా రైతులు పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నారు.

**దుక్కి దున్నడం నుంచి..**

దుక్కి దున్నడం, విత్తనాలు, క్రిమిసంహారకాలు, ఎరువుల కోసం ఒక్కో ఎకరాకు సుమారు రూ.30 వేల నుంచి రూ. 45 వేల వరకు ఖర్చు చేశారు. మొదట విత్తనాలు వేసవి సమయంలో సరిగా వర్షాలు కురవ లేదు. మొలకెత్తక పోవడంతో కొందరు రైతులు మళ్లీ విత్తనాలు వేశారు. ఆగస్టు నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తుండగా ప్రస్తుతం పంటకు చీడపీడలు సోకుతున్నాయి. క్రిమి సంహారకాలు పిచికారి చేద్దా మంటే రోజు వర్షం కురుస్తోంది. ఇప్పుడే పత్తి పూత దశలో ఉంది. కొన్ని చోట కాయదశలో ఉంది. పచ్చ దోమ, తెల్లదోమ ఆశించి మొక్కల అడుగు భాగం నుంచి పత్రహరితాన్ని పీలుస్తున్నాయి. దీంతో ఆకులు మొదట పచ్చబారి ఆతరువాత ఎరుపు రంగులోకి మారుతున్నాయి. ఆకులు కింది వైపునకు ముడుచుకు పోతున్నాయి. ఈ పురుగులు రసం పీల్చడంతో గూడలు బలహీన పడతాయి. పిందె పరిమాణం తగ్గుతుంది. దిగుబడి కూడా తగ్గిపోయే అవకాశముందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# వివిధ వైద్య పద్ధతులకు ఆద్యం ఆయుర్వేద వైద్యం





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ప్రపంచంలోని వివిధ వైద్య పద్ధతులకు భారతీయ ఆయుర్వేద వైద్యం ఆద్యం పోసిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆర్ఎంఓ భీష్మ, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల వైద్య పద్ధతులకు భారతీయ ఆయుర్వేద వైద్యం పునాది లాంటిదని అన్నారు. నాచురోపతి, యునాని, యోగ ఇతర అనేక పద్ధతులను వినియోగించి అనేక రకాల వ్యాధులను తగ్గించడం జరుగుతుందని తెలిపారు. ఆయుర్వేద పద్ధతుల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించవచ్చని, ప్రతి నిత్యం యోగా చేయడం ద్వారా దైనందిన జీవితంలో ఆరోగ్యంగా ఉంటామన్నారు. జిల్లాలో ఆయుష్ వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, మధుమేహం, రక్త పోటు, వివిధ రకాల వ్యాధులకు చికిత్స అందించడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నిర్మల్ కలెక్టరేట్‌లో

# బతుకమ్మ సంబురాలు

**వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** మంగళవారం రాత్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బతుకమ్మలకు పూజలు చేశారు. సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిరోజు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. అంతకుముందు పలువురు మహిళా ఉద్యోగులు వేసిన రంగవల్లులను కలెక్టర్ పరిశీలించారు. సామాజిక అంశాలపై అవగాహన పెంపొందేలా రంగవల్లులను రూపొందించిన ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



## బతుకమ్మ ఘాట్‌లను ఏర్పాటు చేయాలి

**మంచిర్యాల, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** క్యాతనపల్లి పురపాలకం పరిధిలోన అమరవాది గ్రామంలోని చెరువు, వాగుల వద్ద బతుకమ్మ ఘాట్ ల ఏర్పాటు, వివిధ సమస్య అంశాలపై మంగళవారం మాజీ కౌన్సిలర్ మహేష్ కమిషనర్ రాజుకు వినతి పత్రం అందజేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా పండుగను 9 రోజులు ప్రజలు పెద్ద ఎత్తున జరుపుకుంటారని, బతకమ్మ ఘాట్‌ల వద్ద సెంట్రల్ లైటింగ్, పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని కోరారు.



**హాస్పిటల్ సమస్యల పరిష్కరించాలని**

## ఆమరణ నిరాహార దీక్ష



**నార్నూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ముప్పై పడకల హాస్పిటల్‌లో సదుపాయలతో పాటు వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షుడు బిక్కు రాథోడ్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టామని తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతమైన నార్నూర్, గాదిగూడ మండల మారుమూల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ముప్పై పడకల దవాఖానను ప్రారంభించిందన్నారు. నేటికీ కనీస సౌకర్యాలు, వైద్య సిబ్బంది కొరత ఉండడంతో అత్యవసర సమయంలో వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్, ఉట్నూర్ ప్రభుత్వ హాస్పిటల్ వెళ్లాల్సి వస్తుందన్నారు. సుమారు 80 కిలోమీటర్ల దూర ప్రయాణంలో సకాలంలో వైద్యం అందక మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు దీక్ష చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. విషయం తెలిసిన నార్నూర్ సీఐ ప్రభాకర్, ఎస్సై అఖిల్, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని దీక్ష విరమించుకోవాలని సముదాయించిన.. వినకపోవడంతో వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, దేవిదాస్, రాజు, శ్రీకాంత్, శ్రీధర్ తదితరులున్నారు.

## జాయి సాగు చేస్తే కఠిన చర్యలు : సీఐ ప్రభాకర్

**నార్నూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నార్నూర్ సీఐ ప్రభాకర్ అన్నారు. మంగళవారం నార్నూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. నార్నూర్ మండల కేంద్రంలోని విజయ్ నగర్ కాలనీకి చెందిన కీనక జుగాధిరావు కౌలుకు తీసుకున్న చేనులో గంజాయి సాగు చేస్తున్నట్లు పక్క సమాచారంతో పోలీసులతో కలిసి దాడులు నిర్వహించమన్నారు. 40 గంజాయి మొక్కలను స్వాధీనం చేశామన్నారు. దీని విలువ 4,40,000 వరకు ఉంటుందన్నారు. జుగాధిరావు ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. గంజాయి సాగు చేస్తున్నట్లు పట్టుబడితే ఉపేక్షించేది లేదని, చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ అఖిల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.





# ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. ప్రాంతంలో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 300 కోట్ల రూపాయల వ్యయంతో 650 పడకలతో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావుతో కలిసి ఆకస్మికంగా సందర్శించి జాతీయ రహదారి 63 నిర్మాణంలో భాగంగా కొనసాగుతున్న పనుల పురోగతి వివరాలను పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన అర్హులైన బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారులతో మాట్లాడి వారు వచ్చిన పనుల వివరాలను తెలుసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి



వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని, దరఖాస్తులను నిబంధనలకు లోబడి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.



### సాలేగూడ పాత పాఠశాల

# భవనం కూల్చి వేయాలి

### ఆదివాసీ సంఘాల నాయకులు

**కాసిపేట, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని సాలేగూడ గిరిజన ప్రాథమిక పాఠశాల పాత భవనం కూల్చి వేయాలని ఆదివాసీ సంఘాల నాయకులు, గ్రామస్తులు కోరారు. ఈ మేరకు మంగళవారం కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో సప్తార్ అలీకి వినతిపత్రం అందించారు. సాలేగూడ పాఠశాల పాత భవనం శిథిలావస్థలో ఉండి ప్రమాదకరంగా ఉందని, చదువుకునే పిల్లలకు ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయంగా ఉందన్నారు. ప్రమాదం పొంచి ఉందని, వెంటనే పాత భవనం కూల్చి వేయాలని కోరారు. లేకుంటే గ్రామస్తులు అంతా కలిసి చందాలు వేసి కూల్చివేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు సిడం గణపతి, పెంద్రం ప్రభాకర్, పెంద్రం శ్రీనివాస్, సిడం శంకర్, సిడం జైతు, కుడ్మెత రవీందర్, కిరణ్, రాంచందర్, జలపతి పాల్గొన్నారు.

# స్కావెంజర్ల సమస్యలు పరిష్కరించండి

**నిర్మల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ అన్నారు మంగళవారం నిర్మల్ పట్టణంలో సమావేశం నిర్వహించి వారి డిమాండ్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శలో నియమించబడ్డ సర్వీస్ పర్సనల్ స్వేచ్ఛ కార్మికుల జీతాలను జూన్ నెల నుంచి ఇప్పటి వరకు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. వెంటనే విడుదల చేయాలి. ప్రతి నెల నెల సకాలంలో వేతనాలు అందించాలన్నారు. 2016 నుంచి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నామని మా సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కావడం లేదన్నారు.



పాఠశాలలోని గదులను, మరుగుదొడ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచే కార్మికులను గుర్తించాలని కోరారు. పాఠశాల విద్యార్థుల సంఖ్యను బట్టి కాకుండా ప్రతి సర్వీస్ పర్సన్ వేతనం పెంచాలన్నారు. ప్రతి కార్మికుడికి యూనిఫామ్, ఐడి కార్డు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు.

# ఎమ్మెల్యే కృషితో నిర్మల్ జిల్లా అభివృద్ధి నిధులు



**నిర్మల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కృషితోనే నిర్మల్ పట్టణానికి నిధులు మంజూరైనట్టు బీజేపీ నాయకులు వెల్లడించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రావుల రాంనాథ్, ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు తదితరులు మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్మల్ పట్టణంలో అభివృద్ధి కుంటుపడిందని, కానీ బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కృషితో నిర్మల్ పట్టణ అభివృద్ధికి 57 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. పట్టణంలోని అంతర్గత సీసీ రోడ్లు , డ్రైనేజ్‌ల నిర్మాణానికి 15 కోట్లు, కేంద్ర ప్రభుత్వ స్వచ్ భారత్ మిషన్ పథకం ద్వారా పట్టణంలో ప్లాంట్‌లకు 42 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత మహేశ్వర్ రెడ్డికి దక్కుతుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో పట్టణంలోని కాలనీలు అంభివృద్ధికి నోచుకోలేదన్నారు. నిర్మల్‌కు దిక్సూచిగా ఉన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నియోజక అభివృద్ధికి వందల కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రేనేజీలు, బీటీ రోడ్లు ఇలా మారుమూల గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేక ఎమ్మెల్యేపై అసత్య, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇకనైన కొంత మంది నాయకులు ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.



### బీసీల అభివృద్ధికి

# ప్రభుత్వాల సంయుక్త కృషి

### ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

బీసీ సంఘంలోని 33 కులాలన్నీ ఒకే వేదికగా ఉండి కార్యకలాపాలు నిర్వహించేందుకు బీసీ కుల సముదాయ భవన నిర్మాణ పనులను 3 నెలల్లో పూర్తి చేసి ఆయా కుల సంఘాలకు భవనాలను అప్పగించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్‌లో బీసీ కుల సంఘాల భవన నిర్మాణ సముదాయాన్ని బీసీ సంఘం నాయకులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భవవంలో కలియ తిరుగుతూ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ పనులను మూడు నెలల్లో పూర్తి చేసే దిశగా అధి కారులు సైతం చర్యలు చేపట్టాలని సూచించారు. మరో మూడు, నాలుగు బీసీలోని కుల సంఘాల భవనాలకు సైతం ఇదే ప్రాంతాల్లో భవ నాలు నిర్మించేందుకు మరో 60 లక్షలతో అడ్మినిస్ట్రేషన్ అనుమతి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం సైతం చేపట్టేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వెనుకబడిన బీసీ కులాల అభి వృద్ధి కోసం, స్కిల్ డెవలప్మెంట్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ప్రతినిధులు దత్తు, నర్సాగౌడ్, అశోక్, నర్సములు, బీజేపీ నాయకులు ఉన్నారు.

### బతుకమ్మ సంబరాలపై

# విద్యార్థులకు ఆన్లైన్ పోటీలు

**నిర్మల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ జిల్లాలోని వివిధ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నేపథ్యంలో విద్యార్థులకు ఆన్లైన్ చిత్రలేఖనం వ్యాస రచన పోటీలను షార్ట్ ఫిలిం పోటీలను నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యా శాఖ అధికారి భోజన్న తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ మండల పరిధిలో ఈ పోటీలు ఉంటాయని పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా బహుమతులను అందించడం జరుగుతుందన్నారు.

# రూ.30 వేల స్కాలర్‌షిప్ మిస్ చేసుకోకండి!

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

నైపుణ్యం కలిగిన యువతీ, యువకులు చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రతీ సంవత్సరం 15 వేల మందికి అజీం ప్రేమ్‌జీ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది. ఆర్థిక సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా విద్యార్థులకు, ఉన్నత విద్యను అభ్యసించడానికి ఈ స్కాలర్‌షిప్ ఎంతగానో తోడ్పడుతుంది. ప్రతీ సంవత్సరం 15 వేల మందికి రూ.30,000 స్కాలర్‌షిప్‌ను అందిస్తోంది. ముఖ్యంగా, ఆర్థికంగా వెనుకబడిన మహిళా విద్యార్థినులకు ఉన్నత విద్యను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ స్కాలర్‌షిప్ ద్వారా నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలు ఉన్నత విద్యను అభ్యసించవచ్చు. ఈ అవకాశాన్ని సద్వి



నియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కోరుతుంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు మాత్రమే కాకుండా, సమాజ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థినులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలు లేదా కళాశాలల నుండి 10వ, 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ కాలేజ్ లేదా విశ్వవిద్యాలయంలో డిప్లొమా, డిగ్రీ, ఇంజినీరింగ్ లేదా ఎంబీబీఎస్ కోర్సు మొదటి సంవత్సరంలో చేరి ఉండాలి. దరఖాస్తుకు ఎలాంటి రుసుము లేకుండా, ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తారు. అర్హతగల విద్యార్థినులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ఈ సమాచారాన్ని ఇతరులకు కూడా తెలియజేయాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కోరుతోంది. దరఖాస్తు చేసుకోవడానికి, మరిన్ని వివరాల కోసం అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

### ట్రాయ్ కాగ్ సభ్యుడు ప్రభాకర్ రావు

**నిర్మల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
టెలికాం వినియోగదారులు, సామాన్య ప్రజలు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా కాగ్ సభ్యుడు రావూరి పరభాకర్ రావు అన్నారు. టెలికాం, సైబర్ నేరాలపై జిల్లా కేంద్రం లోని వశిష్ఠ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టెలికాం వినియోగదారుల హక్కుల కోసం భారత ప్రభుత్వం 1997లో ట్రాయ్ చట్టాన్ని తీసుకువచ్చింద న్నారు. అవాంఛిత మొబైల్ కాల్స్ నియంత్రణ కోసం ట్రాయ్ 1909 నంబర్ కేటాయించిందని తెలిపారు. టెలి మార్కెటింగ్ కాల్స్‌ని అడ్డుకోవడానికి డీఎన్డీ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. 2025 అంద రూ బ్రాడ్ బాండ్ వినియోగించేలా దేశ వ్యాప్తంగా 7 లక్షల గ్రామాలలో అంతర్జాల సేవలను అందుబాటు లోకి తెస్తున్నామని వివరించారు. సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఎస్డిఈ గోవిం దు, రమణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అఖిలేశ్ కుమార్ సింగ్, ఎయిర్టెల్, జియో, వోడాఫోన్ కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాసిపేట 2-గనిపై నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
వాస్తవ లాభాలపై వాటా ఇవ్వకుండా సింగరేణి కార్మికు లకు జరిగిన మోసంపై మంగళవారం కాసిపేట 2 గని పై టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కారుకూరి తిరుపతి, సా రంగపా ణీలు మాట్లాడుతూ 2024, 25 సంవత్సరానికి సంబం ధించిన వాస్తవ లాభాలు రూ 63 94 కోట్లకు గాను రూ 23 60 కోట్లు మాత్రమే ప్రకటించి రూ 4,000 కోట్లు పక్కన పెట్టడం సింగరేణి కార్మిక వర్గానికి తీరని మోసం చేసినట్లే అన్నారు. రూ5లక్షల లాభాల వాటర్ రావలసిన కార్మికుని కి రూ 1,95, 000కి పరిమితం చేయడం వారి శ్రమను దోచుకోవడమే అని అన్నారు. సింగరేణి అభివృద్ధికి పక్కన పెట్టిన డబ్బులు తెలియదు గాని ఈ సంవత్సరం లాభా ల్లో చెల్లిస్తున్నామని చెప్పి రూ 63 94 కోట్లలో రూ2360 కోట్లకే లాభాల వాటా చెల్లింపును పరిమితం చేయడం అంటే వాస్తవ లాభాల లో 12.8% మాత్రమే కార్మిక వర్గానికి చెందిందని అ న్నారు. దీనిపై పోరాడా ల్సిన గుర్తింపు ప్రాథమిక సం ఘాలు స్పందించకపోవ డం శోచనీయమని అన్నారు. గత ఏడాది కూడా తెలం గాణ బొగ్గుబని కార్మిక సం ఘం మాత్రమే లాభాల వాటా కోతపై నిరసన ప్రకటిం చడం జరిగిందని తెలిపా రు. ఇప్పటికైనా సింగరేణి కార్మిక సంఘాలు కార్మిక వర్గానికి జరుగుతున్న నష్టం పై కలిసికట్టుగా పోరాడాలని కోరారు.



# వైద్యులు బాధ్యాతాయుతంగా విధులు నిర్వర్తించాలి





### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యులు, ఇబ్బందిని నియమించి మందులను అందుబాటులో ఉంచి ప్రజల సంక్షేమం కొరకు తగు చర్యలు తీసుకుంటుం దని తెలిపారు. ఈ క్రమంలో వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిధిలో కొనసాగుతున్న క్యాంటీన్, మార్చురీ గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సంద ర్శించి పాఠశాలలు కొనసాగుతున్న పనులను పరిశీలించారు. దసరా సెలవులు ముగిసి పాఠశాల ప్రారంభం లోపు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకుల ద్వారా నిరంత రం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, నివాస ప్రాంతాలలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించా లని ఆయన సూచించారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలి



**నార్నూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ ఉపేందర్ వైద్య అధికారులకు సూచించారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేం ద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ రికార్డులు, వైద్యం అందించే తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాల కారణంగా అపరిశు భ్రత లోపించి సీజనల్ వ్యాధులు సోకే అవకాశాలు ఉంటా యని, గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలని సూచించారు. దవాఖానకు వచ్చే రోగులకు వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి జితేందర్ రెడ్డి, హెచ్ఈఓ తులసీదాస్, సిబ్బంది ఉన్నారు.

## జంగాంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**జైనూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
జైనూర్ మండలం జంగాం గ్రామంలో సడక్‌గూడ మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచి తంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జంగాం కార్యదర్శి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ సీజనల్ వ్యాధులు పట్ల అప్రమ త్తంగా ఉండాలని డెంగ్యూ మలేరియా వ్యాధి నిర్ధారణ అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స చేపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మాజీ కోప్షన్ సభ్యుడు సయ్యద్ సజ్జద్ అలీ, ఎన్ఎం పరమేశ్వారి, రమేష్ ఉమ్మరాణి భరతి జంగు ఆశవర్కర్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.





## కల్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ

**మందమర్రి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను గ్రా మ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రెవెన్యూ అధికారులు పం పిణీ చేశారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్ మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు వరమని ప్రతి ఒక్కరూ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సొత్కు సుదర్శన్, మండల ఇన్చార్జి కడారీ జీవన్ కుమార్, పైడిమల్ల నర్సింగ్, బొజ్జ రాములు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాముఖ్యత





**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాల్లో కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. బతుకమ్మ పండుగకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించిందని, దీనికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మకు పూజలు చేసి,ఉద్యోగులతో కలిసి దాండియా ఆడి సందడి చేశారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా ఫ్యామిలీ డే



**మందమర్రి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా మందమర్రిలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మందమర్రి జీఎం రాధాకృష్ణ, ఎస్వోటు జీఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ ప్రారంభించారు. సింగరేణి కార్మిక, కార్మికేతర కుటుం బాల్లోని మహిళలు యువతులు, సింగరేణి అధికారుల సతీమణులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మహిళలకు పోటీలు నిర్వహించి, జీఎం రాధాకృష్ణ దంపతులు బహుమతులను అందజేసి అభినందించారు. అనంతరం బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.

# పర్యావరణ అనుమతులతోని పనులు నిర్వహించాలి




**ముందస్తుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి**
**అభివృద్ధి పనుల విషయంలో సమన్వంతో పని చేయాలి**
**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
అభివృద్ధి పనుల నిర్మాణంలో పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆమె జిల్లా సర్వే రిపోర్ట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రానున్న రోజుల్లో చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముందుగానే పర్యావరణ అనుమతులు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ప్రాజెక్టులు, రోడ్లు, గనులు, నీటిపారుదల పనులు, అటవీ అభివృద్ధి, పంచాయతీరాజ్, రోడ్లు అండ్ భవనా లు వంటి శాఖల్లో చేపట్టే పనులకు అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమవుతాయని, ఆలస్యం లేకుండా సకాలంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే అనుమతుల సమస్యల వల్ల పనులు నిలిచిపోకుండా, ముందస్తుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచుకోవాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే పనుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తవుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్న కళ్యాణి, సిపిఓ జీవరత్నం, జిల్లా సర్వే రిపోర్ట్ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆయుర్వేద దినోత్సవం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లో మంగళవారం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవం ఘనంగా జరిగింది. మహాగణపతి మందిరంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని డిఎంహెచ్ఓ రాథోడ్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయుష్ డీపీఓ ప్రీతల్ రాథోడ్, వైద్యులు ఫరీదా బేగం, ఇక్రామ్ రోగులను పరీక్షించి మందులు అందజేశారు. స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు.


## వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**ముథోల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
మండలంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం (ఎస్ఎంఎఎం)లో 2025-26 సంవత్సరంలో భాగంగా వ్యవసాయ పనిముట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దాసరి రచన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్ , రోటావేటర్, స్ట్రా బేలర్, కేజు వీల్స్, పవర్ టిల్లర్స్, పవర్ వీడర్, బండ్ ఫార్మర్, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్, బ్రష్ కట్టర్ లాంటి వ్యవసాయ పనిముట్లు అర్హులైన రైతుల కు అందజేస్తామన్నారు. ఇందుకోసం చిన్న, సన్నకారు, ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ప్రతీ ఆలయంలో జమ్మి మొక్కలు నాటుతాం

**జన్నారం, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో జమ్మి చెట్లు నాటుతామని హరిత సేవా సమితి సభ్యుడు నరేష్ గౌడ్ అన్నారు. మంగళవారం జన్నారం మండలంలోని రామాలయంలో జమ్మి చెట్టుకు పూజలు చేసి ఆలయం ముందు జమ్మి మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ భాగంగా జన్నారం మండలం రామలయ ఆవరణలో జమ్మి మొక్కను నాటినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మాజీ ఎంపీ సంతోష్ కుమార్ భావితరాల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ప్రతి దసరాకు జమ్మి మొక్క నాటే కార్యక్రమం చేపట్టి తన వంతుగా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో హరిత సేవా సభ్యులు కాసెట్టి లక్ష్మణ్, బిఆర్ఎస్ పార్టీ శెట్టిపల్లి సత్యం మున్వర్ అలీ ఖాన్ శ్రీనివాస్ గౌడ్, పురుషోత్తం, ప్రణవ్ కుమార్, భాస్కర్ గౌడ్ రాజన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపులు ఆర్థికంగా ఎదగాలి

**కుభీర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
మున్నూరు కాపులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడంతో పాటు కాపులు ఐక్యతను చాటేందుకు ప్రతి మున్నూరు కాపు యువత చైతన్యవంతులు కావాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొట్టే హనుమండ్లు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఆయా మండలాల ప్రతినిధులతో కలిసి నిఘ్వా, మాలేగాం, కుప్టి, కస్ర తదితర గ్రామాలలో కులస్తులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. ప్రతి మున్నూరు కాపు యువత సమాజానికి దిక్సూచిగా నిలువాలని అప్పుడే సమాజంలో మున్నూరు కాపులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదగాలంటే ముందుగా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. కష్టపడి పనిచేసే తత్వం కలిగి ఉన్న మున్నూరు కాపులు రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగాలలో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మున్నూరు కాపులు ఆర్థికంగా



బలోపేతం కావడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భైంసా పట్టణంలో అక్టోబర్ 5న నిర్వహించే తాలూకా మున్నూరు కాపుల ప్రత్యేక సమావేశానికి తాలుకాలోని అన్ని గ్రామాల్లో ఉన్న మున్నూరు కాపు సంఘాల నుండి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట భైంసా టౌన్ అధ్యక్షులు ఎన్పోతుల మల్లేష్, మాజీ కౌన్సిలర్ రావుల పోశెట్టి, లక్ష్మీనారాయణ, దేవిదాస్, కే.శంకర్, కుప్టి చిన్ను, ఆయా గ్రామాల సంఘాల బాధ్యులు ఉన్నారు.

## వచ్చిన బస్తాలు 260.. రైతులు మాత్రం 1500 మంది





**తాండూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
నెలలు గడుస్తున్నా యూరియా బస్తా కోసం అన్నదాతలకు తిప్పలు తప్పడం లేదు. తాండూర్ మండలవ్యాప్తంగా రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియా అవసరం పెరిగింది. దీంతో పలు గ్రామాల్లో మంగళవారం ఎరువుల దుకాణాలు, సొసైటీల వద్ద బారులు తీరారు. పరిమితంగానే యూరియా ఇవ్వడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాండూరు మండల కేంద్రంలోని కిష్టంపేట రైతువేదిక వద్ద ఉదయం నుంచి రైతులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. యూరియా రావడంతో సమాచారం అందుకున్న రైతులు భారీగా తరలివచ్చి క్యూలైన్‌లో నిలబడ్డారు. సొసైటీకి వచ్చిన యూరియా బస్తాలు 260 మాత్రమే.. కానీ దాదాపు 1500 మందిపైనే రైతులు రైతు వేదిక వద్దకు రావడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో పోలీసులు సైతం అక్కడికి చేరుకున్నారు. కాగా కాసిపేట గ్రామానికి చెందిన గొర్లపల్లి పెంటమ్మ అనే మహిళ యూరియా కోసం లైనులో వేచి ఉన్న క్రమంలో జరిగిన తోపులాటలో అస్వస్థతకు గురైంది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెకు సపర్యలు చేయడంతో కోలుకున్నది. వ్యవసాయ అధికారులు మాత్రం ఈ రోజు స్టాకు ఉన్న మేరకు 260 యూరియా బస్తాలు కోసం ఉదయం రైతులకు టోకెన్లు ఇచ్చారు. వారికి మాత్రమే యూరియా బస్తాలు పంపిణీ చేశారు. లైన్‌లో వేచి ఉండి టోకెన్ అందని మిగిలి ఉన్న రైతులతోపాటు నూతనంగా క్యూ కట్టి లైన్‌లో ఉన్న రైతులకు వచ్చే లోడ్ కోసం ఈ రోజు మధ్యాహ్నం నుంచి టోకెన్లు ఇవ్వడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. రెండు రోజుల్లో మళ్లీ యూరియా వస్తుందని తాండూర్ సీఐ దేవయ్య రైతులకు నచ్చచెప్పారు. సీఐ దేవయ్య వ్యవసాయ శాఖ జిల్లా ఇన్‌ఛార్జి ఏడీ సురేఖతో ఫోన్‌లో మాట్లాడారు. రైతులు గ్రామాల నుంచి వ్యయ ప్రయాసల కోర్చి మండల కేంద్రానికి తరలివచ్చి ఒకేచోట గుమిగూడి ఇబ్బందులు పడకుండా చూడాలని కోరడంతో స్పందించిన ఏడీ సురేఖ ఇక నుంచి మండలానికి వచ్చే యూరియా లోడ్లను గ్రామాల వారిగా రైతులకు టోకెన్లు ఇచ్చి యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఏడీ హామీ ఇచ్చారని సీఐ తెలిపారు.



## ప్రకృతి సంపదను కాపాడుకుందాం

**జన్నారం, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కవ్వాల్ అభయారణ్యంలో పర్యటించిన శాస్త్రవేత్త డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ జీవ వైవిధ్యానికి పుట్టినిల్లు కవ్వాల్ అభయారణ్యమని అన్నారు. మంగళవారం జన్నారంతో పాటు బీర్సాయిపేట్, తదితర ప్రాంతాల్లోని అటవీ క్షేత్రాల్లో ఆయన పర్యటించి అరుదైన శిలింద్రాలను గుర్తించి పరిశోధనలు చేశారు. అభయారణ్యంలో ఎక్కువగా పుట్టగొడుగు జాతికి చెందిన అరుదైన శిలీంద్రాలను గుర్తిస్తున్నామన్నారు. ఉత్తర భారత దేశంలో మాత్రమే అలాంటి శిలీంద్రాలు కనిపిస్తాయని వెల్లడించారు. ఎన్నో జీవజాతులు అంతరించిపోతున్నాయని ప్రతి ఇంటిలో పిచ్చుకలు కనిపిస్తూ ఉండేవని అటువంటి పిచ్చుకలు కనుమరుగై పోయిన ఈ రోజుల్లో కవ్వాల్ అభయారణ్యంలో పర్యటించడం మంచి అనుభూతినిచ్చిందన్నారు. పచ్చ బంగారం లాంటి అటవీ సంపదను కాపాడుకోవాలన్నారు.

## మహారాష్ట్రలో వ్యవసాయ మార్కెట్ల సందర్శన

**ముథోల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
మంగళవారం, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ నేతృత్వంలో మహారాష్ట్రలోని పర్భని, బస్మాత్, నాందేడ్ వ్యవసాయ మార్కెట్లను సందర్శించారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిపై అక్కడి చైర్మన్లతో చర్చించి, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు మార్కెట్ల ద్వారా అందిస్తున్న లబ్ధిని వివరించారు. ఈ స్టడీ టూర్ లో వైస్ చైర్మన్ ఫరూక్ అహ్మద్, ఏఎంసీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.





## రైతులకు అవసరం మేరకు
# యూరియా పంపిణీ చేయాలి
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో సాగు అవుతున్న పంటకు అవసరం మేరకు యూరియా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళ వారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాం బర్‌లో జిల్లా వ్యవసాయ, సహకార శాఖల అధికా రులతో యూరియా నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ జిల్లాలో సాగు అవుతున్న పంటకు రైతులకు అవసరం మేరకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసు కోవాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాల పరిధిలో సాగు అవుతున్న భూమి విస్తీర్ణానికి అనుగుణంగా రైతులకు యూరియా పంపిణీ చేయాలని తెలిపారు. రైతులు ముందస్తుగా యూరియా నిలువ చేసుకోకుండా అవసరం మేరకు మాత్రమే తీసుకొని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న కండక్టర్



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ నుంచి ఆదిలాబాద్‌కు మంగళవారం వచ్చిన ఆర్టీసీ బస్‌లో కండక్టర్ స్వామికి ఓ మహిళకు సంబం ధించిన పర్స్ దొరికింది. అందులో రూ. 32 వేలు నగదు, 2.5 గ్రాముల బంగారం ఉండటంతో కండక్టర్ ఆ బ్యాగ్‌ను డిపోలో అప్పగించారు. గుడిహత్నూర్ మండలం సీతాగొందికి చెందిన సురయ్యా తన బ్యాగ్ పోగొట్టుకున్నట్లు గుర్తించి, మంగళవారం ఆమెకు డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి బ్యాగ్‌ను అప్పగించారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్‌ను సన్మానించారు.

## కార్మికులకు కనీస వేతనం
# రూ.26 వేలు చెల్లించాలి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆసుపత్రుల్లో ఐహెచ్‌ఎఫ్ఎంఎస్ విభాగంలో పని చేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మి కులతో ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నా యని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ ఆరోపించారు. ఆదిలాబాద్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరిగిన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం 26న ఛలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమావేశం
- ఇండ్ల నిర్మాణంపై అవగాహన కల్పించాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. మం గళవారం సాయంత్రం సోన్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురో గతిపై సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో మార్క్ అవుట్, బేస్ మెంట్, తదనంతర నిర్మాణ దశలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవం తంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 30లోపు అను మతులు పొందిన అన్ని ఇళ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తి చేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మా ణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికా రులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్, నిబంధనల ప్రకారం ప్రతి దశకు సంబంధించిన ఫోటోలు సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని చెప్పారు. జిల్లా స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను కలెక్టర్ వెల్లడిస్తూ, తెలంగాణ ప్రభుత్వం పేదలకు గృహాలు కల్పించేందుకు ప్రతిష్ఠాత్మకంగా ఇంద్రమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 9,161 ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.(ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున, పీవీటీజీలకు ప్రత్యేకంగా) ఇందులో 60 శాతం మార్క్ అవుట్లు పూర్తవగా, 50 శాతం పైగా ఇళ్లు బేస్‌మెంట్ స్థాయి వరకు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 24 కోట్ల 68 లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం కావలసిన వారికి స్వయం సహాయక సంఘాలు దాదాపు రూ.3 కోట్లు రుణాలు అందిస్తున్నాయని తెలిపారు. గత 45 రోజుల్లో 20 రోజులు భారీ వర్షాలు కురిసినప్పటికీ, ప్రస్తుతం లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరా రు. ఇండ్ల నిర్మాణాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా సమీప ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించాలని, లబ్ధిదారులకు అవసరమైన అన్ని విధాల సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. ఎటువంటి వదంతులు, తప్పుడు సమాచారం నమ్మవద్దని, వేగవంతంగా నిర్మాణాలను పూర్తి చేస్తే, చెల్లింపులు క్రమంగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవో సురేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మేలు



### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
సామాన్య, మధ్య తరగతి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా బీజేపీ ప్రభుత్వం జీఎస్టీలో సమూల మార్పులను తీసుకొచ్చిం దని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గతంలో ఉన్న నాలుగు స్లాబ్ లను రెండు స్లాబ్ లకు తీసుకొని రావడం అందులోనూ సా మాన్యులు మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే అనేక వస్తువు ల్లో టాక్స్‌ను తొలగించడం కొన్ని వస్తువులకు 05 శాతం కు దించడం వల్ల పేదలకు మేలు జరిగిందని అన్నారు. వస్తువుల ధరలు తగ్గడం వల్ల కొనుగోలు సామర్థ్యం పెరుగుతుంద న్నారు. తెలంగాణ రాష్ట్రంలో 3.25 కోట్ల మందికి ప్రయో జనం చేకూరడంతో పాటు 35 నుంచి 40 వేల కోట్లు ఆదా అవుతుందన్నారు. మోదీ ప్రధానమంత్రి పదవి చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు తీసుకునే నిర్ణయాలతో దేశం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



### జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్, సీఐ రమేశ్

**జైనూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు మరియు, సీఐ రమేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలురు, బాలికల కబడ్డీ ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ విశ్వనాథ్ మాట్లా డుతూ పిల్లలు చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడా నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. క్రీడా రంగాలలో రాణించడం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. క్రీడల్లో రాణించాలంటే విద్యార్థులు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. సీఐ రమేశ్ మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని విద్యార్థి దశ నుంచే పిల్లలు ఆటల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మద్యం, గుట్కా, గంజాయి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అంతకు ముందు వ్యాయామ ఉపాధ్యాయుల అసోసియేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ మరియు పోలీస్ అధికారులను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రవికుమార్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, నాయకులు మెస్రం అంబాజీ, కనక గంగారం, జాదవ్ ధరం సింగ్, మండాడి లింగు, ఆత్రం దత్తు, ఉయిక చందన్, ఆడ అమృత్, కోట్నాక్ దౌలత్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో
# బీఆర్ఎస్ విజయం ఖాయం
### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయ దంఖా మోగియ్యనుందని, దీని కోసం ప్రతీ కార్యకర్త కంకణ బద్దులై బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగ ళవారం నేరడిగొండ మండల బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి ఉయిక గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు సంజీవ్, నాయకులు సంతోష్, రవి బీఆర్ఎస్ లో చేరడంతో వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బీఆర్ఎస్ లో చేరిన వెంకటేష్ మాట్లాడుతూ రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకత్వంలోనే బోథ్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తుందని నమ్మి పార్టీలో చేరడం జరిగిందన్నారు.

# స్వర్ణ ప్రాజెక్టు వదర ఉధృతి

**సారంగాపూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా మం డలంలోని స్వర్ణ ప్రాజెక్టుకు వరద ప్రవాహం పెరిగింది. ప్రాజెక్టులోకి 3800 క్యూసెక్కుల నీరు చేరుతుండటంతో, అధికారులు 2 గేట్లను తెరిచి 4905 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 1183.00 అడుగులు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 1182.9 అడుగులకు చేరుకుంది.





# సింగరేణి గ్రాస్ ప్రాఫిట్‌లో కార్మికుల వాటా ఇవ్వాలి

- లాభాల వాటా సీఎం బిక్షం వేసినట్లు ప్రకటించిండు
- సంస్థ దివాలా తీయడానికి కాంగ్రెస్సే కారణం
- పెద్దపల్లి, మంచిర్యాలలో గూండాయిజం పెరిగింది
- సమయానిన బట్టి జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటిస్తం
- శ్రీరాంపూర్‌లో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత



**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
సింగరేణి లాభాల వాటాను కార్మికులకు మొత్తం గ్రాస్ ప్రాఫిట్‌పై ఇవ్వాల్సిందని, సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికుల వాటా ముందుగా పక్కకు పెట్టి తరువాత అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించాల్సిందని ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆనాటి ఆంధ్ర వలస పాలనలో మన యువతకు ఉద్యోగాలు అంటే కేవలం బొగ్గు బాయిలే ఉండేవని, ఇక్కడి ప్రజలకు బతుకుదెరువును చూపిన సిరులవేణి సింగరేణికి ప్రభుత్వం దాదాపు రూ. 42వేల కోట్లు బకాయిలు పెట్టి ఎలా దివాలా తీయిస్తుందో కార్మికులు అర్థం చేసుకోవాలని కవిత అన్నారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో మంగళవారం సాయంత్రం జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొనేందుకు కవిత శ్రీరాంపూర్‌కు వచ్చారు. మహిళలతో కలిసి బతుకమ్మ పేర్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఉన్నపుడు తాము లాభాల వాటాను కార్మికులకు మొత్తం గ్రాస్ ప్రాఫిట్‌పై చెల్లించామని, టోటల్ లాభాల్లో వాటా ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండేళ్లుగా 70 శాతం అభివృద్ధి పేరిట నిధులు పక్కన పెట్టి, ఆ తరువాత 34 శాతం లాభాల వాటా అని చెబుతున్నారని, దీనివల్ల కార్మికులకు నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వ చర్యల వల్ల ఒక్కో కుటుంబానికి లక్షా 50వేలు తగ్గాయన్నారు. కార్మికుల కోసమే కదా కొట్లాడింది... ఈ కార్మికుల కోసమే కదా తెలంగాణ తెచ్చుకుందంటూ దీన్ని తాము చూస్తూ ఊరుకోమని అన్నారు. లెక్కల గారడి చేసి కార్మికులను మోసం చేస్తామంటే ఎల్లకాలం నడవదని, ఇంటికి లక్ష రూపాయలు ముఖ్యమంత్రి లాస్ చేసాడని ఎద్దేవా చేశారు. లాభాల్లో వాటా కార్మికులకు భిక్షం వేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని, అది కరెక్టు కాదన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఉండకూడదని అన్నారు. సంస్థలో రాజకీయ జోక్యాన్ని సహించేదిలేదని, కార్మికుల చెమటతో తెలంగాణలో ప్రతి ఇంట్లో బుగ్గ వెలుగుతోందని, ఫ్యాన్ తిరుగుతోందని అన్నారు. ఆ విషయం మర్చిపోవద్దని హితవు పలికారు. గనులు, కార్మికులను కాపాడుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.

కొత్త బాయిలు తెరిచి, ఇక్కడి యువతకు కొత్త ఉద్యోగాలు ఇవ్వాల్సింది పోయి, కాంగ్రెస్ వచ్చిన తరువాత ఎక్కడో కర్నాటకలో బంగారం గని, ఇంకెక్కడో రాగి గని కొన్నారని ఎద్దేవా చేశారు. ఇదిలా ఉంటే ఆ గనులు ఏర్పాటు చేసేందుకు కూడా డబ్బులు లేవని ఎల్ఐసీ దగ్గర రూ. 3వేల కోట్లు అప్పు అడగడం సిగ్గు చేటన్నారు. స్వయంగా ప్రభుత్వం దగ్గర సింగరేణి సొమ్ము రూ.42 వేల కోట్లు ఉంటే, దాన్ని ప్రభుత్వం సంస్థకు ఇయ్యకుండా, ఇతర గనులను అభివృద్ధి చేసేందుకు ఉపయోగించకుండా, ఖర్చుల కోసం ఎల్ఐసీని అడుక్కొనే పరిస్థితి కల్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంస్థను ఎలా దివాలా తీయిస్తున్నదో కార్మికులు అర్థం చేసుకోవాలన్నారు. ముందుగా కాంగ్రెస్ నేతలు అవినీతిని తగ్గించుకోవాలని, వారు అవినీతిని తగ్గించుకుంటే కొత్తబాయిలు, ప్రాజెక్టులు వస్తాయని, అప్పుడు వందలు, వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉంటుందని, ఆ దిశగా ప్రయత్నం చేయాలని అన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో చూస్తే ఆడికెల్లి ఈడిదాకా కాంగ్రెస్ నాయకులు గెలిచి కూర్చున్నారనీ, పోనీ ఎమన్నా మంచి పనులు చేసింర్రా అంటే.... మొత్తం గూండాయిజమే చేస్తున్నారని ఆరోపించారు. అందరినీ కొట్టించడం, జైల్లో పెట్టడం, పోలీసులకు పట్టించడం వంటి చర్యలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ రాజ్యం నడుస్తుందా....? పోలీస్ రాజ్యం నడుస్తుందా....? అర్థంగాని పరిస్థితి ఉందన్నారు. దాన్ని తగ్గించుకోవలసిన అవసరం ఉందని, తెలంగాణ ప్రజలు కొన్ని రోజులే సైలెంట్‌గా ఉంటారని, ఎవరు ఏం చేస్తున్నారో గమనిస్తూ ఉంటారన్నారు. ఇట్లనే దౌర్జన్యం చేస్తే మళ్లీ అవకాశం వచ్చినప్పుడు ప్రతిపక్షంలో కూర్చోబెడతారు తప్ప.... అధికారంలో కొనసాగించన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. సింగరేణి జాగృతి భవిష్యత్తులో రాజకీయ పార్టీగా అవతరిస్తదా..? అన్న విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ భవిష్యత్తులో జాగృతి ఏం చేస్తుందన్నది సింగరేణి కార్మికులే నిర్ణయించాలన్నారు. తెలంగాణ రాకుముందు కూడా కార్మికుల మధ్యనే తాను ఉన్నానని, అప్పుడు ప్రతి సంవత్సరం ఏదో ఒక చోట బతుకమ్మ ఆడానన్నారు. ఇప్పుడు కూడా అదే చేస్తున్నానని, రేపు పొద్దున కూడా ఏం జేయాలన్న సింగరేణి కార్మికుల వద్దకే వస్తానని స్పష్టం చేశారు. ఆ తరువాత సమయం, అవసరాన్ని బట్టి ప్రకటిస్తామన్నారు. ఇది తన ఒక్కదాని లాభం కోసం కాదని, ఏం చేసినా అందరికి మంచి కోసం చేయాలని, దాని కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. సింగరేణి జాగృతి అధ్యక్షురాలిగా కొత్త గనులు రావడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించగా, కేసీఆర్ సంవత్సరానికి ఐదు గనులు ఓపెన్ చేయవచ్చనే సమగ్ర రిపోర్టు తయారు చేయించారన్నారు. దాన్ని కార్యరూపంలోకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క గని కూడా తెరిచే ఉద్దేశ్యం లేదని, సంవత్సరానికి 5 గనులు తెరవండని సూచించారు. ఇటీవల సీఎండీని కలిసి కొత్త గనుల ఏర్పాటుపై చర్చించామని, అందుకోసం హెచ్ఎంఎస్, సింగరేణి జాగృతి కలిసి పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు

- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్
- కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్లు కొల్లగొట్టారు..
- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్



**మందమర్రి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 8 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకట స్వామి ధ్వజమెత్తారు. చేసిన అప్పులకు 5 వేల కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం చెల్లిస్తుందని, రాష్ట్రంలో ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నార్నారు. మంగళవారం మందమ ర్రిలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కుటుంబ ప్రయోజనాలకు పెద్దపీట వేశారని, కుంభకోణాలకు పాల్పడిన ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు. రాష్ట్రంలో సన్న బియ్యాన్ని అర్హులైన వారికి పంపిణీ చేస్తున్నామన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వలేదని తెలిపారు. తన నియోజకవర్గంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేశామని, నూతన రేషన్‌కార్డులను పెద్ద సంఖ్యలో పంపిణీ చేశామన్నారు. అంతే కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టు వేస్ట్ ప్రాజెక్టు అని తెలిపారు. తుమ్మిడి హెట్టి వద్ద ప్రాజెక్టు చేపడితే జిల్లా సస్యశ్యామలం అయ్యేదని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి సొంత నిర్మాణాలతో కట్టిన కాళేశ్వరం కుప్పకూలిపోయిందన్నారు. ఈ ప్రాజెక్టుతో సంబంధం లేకుండా 80 శాతం పంటలు పండుతున్నాయన్నారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను అమలు చే స్తున్నామని తెలిపారు. గతంలో చెన్నూరు బీఆర్ఎస్ పార్టీ ఆగడాలు మితిమీరిపోయిన సంగతి ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం మంత్రి వివేక్‌వెంకట స్వామిని నూరు భాష సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ ముస్లీంమైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అర్హులైన వారు పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సలావుద్దీన్, షరీఫ్, సుకుర్, జమీల్, ఇసాక్, చోటమియా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి

### పోషణమాసం కార్యక్రమంలో సీడీపీవో

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
అంగన్వాడీ టీచర్లు తమ విధినిర్వహణను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించాలని బెల్లంపల్లి ఏడీపీవో స్వరూపా రాణి అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తాండూర్ సెక్టార్ లోని మహాలక్ష్మి వాడ అంగన్వాడీ సెంటర్‌లో పోషణమాసం సందర్భంగా ఈసీసీ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. తల్లులు, గర్భిణిలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడమే కాకుండా వారు ఆరోగ్యం ఉండేలా జాగ్రత్తలు సూచించాలని చెప్పారు. బాల్య, ప్రారంభ, సంరక్షణ పోషణ, సార్వత్రిక అభివృద్ధిపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. చిన్నారులకు సరైన పోషణతో పాటు సరైన విద్యాబోధన చేస్తే వారు శారీరకంగా మానసికంగా ఎదుగుతారని సీడీపీఓ అన్నారు. తక్కువ ఖర్చుతో ఆటవస్తులను తయారు చేసి వాటి ద్వారా పాఠాలు చెబితే చేస్తే పిల్లలు త్వరగా నేర్చుకోగలుగుతారని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎప్పటికప్పుడు పిల్లల మానసిక శారీరక ఎదుగుదలపై దృష్టి సారించాలని సీడీపీఓ సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వరూప, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## విద్యార్థినికి కలెక్టర్ సన్మానం

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
నీట్-2025 ఆల్ ఇండియా దివ్యాంగుల కేటగి రీలో 2671 ర్యాంకు సాధించి ఉస్మానియా మెడికల్ కాలేజీలో సీటు సాధించిన కౌటాల మండలంలోని గురుడుపేట గ్రామానికి చెందిన బూర్ల అవంతిని కలెక్టర్ వెంకటేష్ దోత్రే మంగళవారం సన్మానించారు. జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్తో కలిసి శాలువా కప్పి సన్మానించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరో హించాలని, విద్యకు ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారం అందేలా చూస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ మహేష్ పాల్గొన్నారు.

## అటవీ శాఖలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి



**కెరమెరి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
కెరమెరి అటవీ రేంజ్ పరిధిలో ఆదివాసీలకు, బడుగు, బలహీనవర్గాల వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెరమెరి ఎఫ్ఆర్వో మజీరోద్దీన్ కేవలం ఒకే సామాజిక వర్గం వారికి ఉపాధి అవకాశాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో చాలా మంది నిరుద్యోగులు ఆదివాసీ యువత ఉపాధి లేక చదువుకొని కూలి పనిచేస్తే ఖాళీగా ఉన్నారన్నారు. ఇదే ఏజెన్సీ ప్రాంతంలో అటవీ రేంజ్ కార్యాలయంలో ఉపాధి దొరుకుతుందని అనుకుం టే ఒకే సామాజిక వర్గం వారితో భర్తీ చేయడంతో ఆదివాసీ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారన్నారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ నాయకులు ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్, కొలాం సంఘం నాయకులు మారుతి, లక్ష్మణ్, బాపురావు పాల్గొన్నారు.



# కాంతార చాప్టర్ 1 ట్రైలర్ సెన్సేషన్..

2022లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా తెరకెక్కుతున్న 'కాంతార: చాప్టర్ 1' ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. రిషబ్ శెట్టి నటిస్తున్న ఈ సినిమాకు ఆయనే దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా విడుదలైన ట్రైలర్‌కు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఇప్పటికే ఈ ట్రైలర్ అన్ని డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లపై కలిపి 107 మిలియన్ వ్యూస్ సాధించింది. అలాగే అన్ని భాషల్లో కలిపి 3.5 మిలియన్ లైక్స్ వచ్చాయి. దింతో ఈ సినిమాపై ఉన్న క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో అర్థమవుతోంది. ముఖ్యంగా హిందీ ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. దీనిని బట్టి హిందీ మార్కెట్‌లో సినిమా ఎంతగా ఆకట్టుకుంటుందో అర్థమవుతోంది.కాంతార ట్రైలర్ విజువల్‌గా చాలా స్ట్రాంగ్‌గా ఉంది. ఫోక్ టచ్, ఇంటెన్సిటీ, మ్యూజిక్, విజువల్స్ అన్నీ బలంగా కనిపించాయి. సాంకేతికంగా కాదు, భావోద్వేగాల పరంగా కూడా ట్రైలర్ చాలా బలంగా నిలిచింది. దీన్ని చూసిన ఫ్యాన్స్ "ఇది కేవలం సినిమా కాదు, ఒక అద్భుతమైన అనుభూతి" అని సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. ఈ ట్రైలర్‌ని పాన్ ఇండియా ప్రమోషన్‌గా తెలుగులో ప్రభాస్, తమిళంలో శివ కార్తికేయన్, హిందీలో హృతిక్ రోషన్, మలయాళంలో పృథ్వీరాజ్ సుకుమారన్ లాంచ్ చేయడం విశేషం. ఈ విధంగా మేకర్స్ అన్ని భాషల ప్రేక్షకులను టార్గెట్ చేస్తూ సినిమా ప్రమోషన్‌ను బలంగా చేస్తున్నారు. సినిమా తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుని U/A 16+ సర్టిఫికేట్ పొందింది. సినిమా రన్‌టైమ్ 168 నిమిషాలు (2 గంటల 48 నిమిషాలు)గా ఉంది. ఇది మాస్ యాక్షన్ డ్రామాకు సరిపోయే నిడివి అని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. గుల్షన్ దేవయ్య విలన్‌గా కనిపించనుండగా, జయరాం, రాకేశ్ పూజారి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు. అక్టోబర్ 2, 2025న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే వచ్చిన ట్రైలర్ స్పందన చూస్తుంటే, మరోసారి కాంతార మ్యాజిక్ రిపీట్ కావడం ఖాయంగా కనిపిస్తోంది.



# 'మిరాయ్' సినిమాపై బన్ని పొగడ్తల వర్షం..

తేజ సజ్జా హీరోగా నటించిన తాజా చిత్రం 'మిరాయ్' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకెళ్తోంది. సెప్టెంబర్ 12న విడుదలైన ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం ఇప్పటికే రూ.130 కోట్ల మార్క్‌ను దాటి, త్వరలో రూ.140 కోట్లు వసూలు చేసే దిశగా సాగుతోంది. ఈ సినిమాకు కార్తిక్ గట్టమనేని దర్శకత్వం వహించగా, సినిమాటోగ్రఫీ కూడా ఆయనే చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ఇప్పుడు సినీ ఇండస్ట్రీలోని ప్రముఖుల ప్రశంసలు కూడా అందుకుంటోంది. తాజగా, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'మిరాయ్'పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన తన X (Twitter) ఖాతాలో మిరాయ్ టీమ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ స్పందించారు. "ఈ సినిమా చాలా అద్భుతంగా ఉంది. తేజ సజ్జా, నీ కష్టానికి, డెడికేషన్‌కి కంగ్రాట్స్. ఇలాంటి సినిమాను చేయడం అంటే చిన్న విషయం కాదు. నా బ్రదర్ మంచు మనోజ్ బ్రిలియంట్‌గా పెర్ఫామ్ చేశారు. రితికా నాయక్, శ్రియ శరణ్, జగపతిబాబు లు తమ పాత్రల్లో బలంగా కనిపించారు" అని అన్నారు.అలాగే ఈ సినిమా టెక్నికల్ గా చాలా రిచ్‌గా ఉందని, సీజీ, ఆర్ట్, సౌండ్ మిక్సింగ్, గౌర హరి సంగీతం వంటి అంశాలన్నీ సినిమాను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లాయన్నారు. దర్శకుడు కార్తిక్ గట్టమనేని చూపిన విజన్ ప్రశంసించదగినదని, ఆయనను "న్యూ ఏజ్ కమర్షియల్ డైరెక్టర్" అని అభివర్ణించారు. అలాగే నిర్మాత టి.జి. విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి కూడా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సినిమాపై ప్రేక్షకులు, అభిమానులు మాత్రమే కాదు.. సినీ ప్రముఖులు కూడా తమ మద్దతు తెలుపుతున్నారు. అల్లు అర్జున్ లాంటి స్టార్ హీరో ప్రశంసలు కురిపించడం మిరాయ్ టీమ్‌కు మరింత ఉత్సాహాన్నిస్తుంది. ఈ సినిమా విజయం చూసి తేజ సజ్జా కెరీర్‌కి ఇది ఓ మైలురాయిగా మారబోతోందని చెబుతున్నారు.



# బికినీలో వైరల్ అవుతున్న సాయి పల్లవి ఫోటోలు!

సాధారణంగా ఎప్పుడూ ట్రెడిషనల్ గా చూసిన హీరోయిన్లను, సడెన్ గ్లామరస్ రోల్స్ లో లేదా లుక్ లో చూడడాన్ని యాక్సెప్ట్ చేయలేరు ప్రేక్షకులు. అలాంటి వారిలో నటి సాయి పల్లవి ఒకరు. ఇప్పటివరకు సాయిపల్లవి చేసిన సినిమాల్లో ఆమె చాలా పద్ధతిగా, గర్ల్ నెక్స్ట్ డోర్ లాంటి పాత్రలో కనిపించింది. సినిమాల్లోనే కాదు బయట ఈవెంట్ లో కూడా చీరకట్టులో ఎంతో సంప్రదాయంగా కనిపిస్తుంటారు సాయి పల్లవి. అలాంటిది సాయి పల్లవి బికినీలో ఉన్న ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి. ఈ ఫోటోల్లో సాయి పల్లవి స్విమ్ సూట్ టైప్ బికినీ ధరించి బీచ్ చిల్ అవుతున్నట్లు కనిపించింది. ఇవి చూసిన ఆమె అభిమానులు ఒక్కసారిగా షాకవుతున్నారు. ఈ ఫోటోల్లో ఉంది నిజంగా సాయి పల్లవేనా? అని ఆశ్చర్యపోతున్నారు. అయితే సాయి పల్లవి బికినీలో ఉన్న ఫొటోలు ఏఐ జనరేటెడ్ అని తెలుస్తోంది. సాయి పల్లవి చెల్లి పూజ కన్నన్ తన ఇన్ స్టాగ్రామ్ లో తన అక్కతో కలిసి బీచ్ వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోలను షేర్ చేసింది. ఇందులో పల్లవి స్విమ్ సూట్ ధరించి ఉంది తప్పా బికినీలో లేదు. వీటిని కాస్త బికినీ ఫొటోలుగా మార్చి వైరల్ చేస్తున్నారు కొందరు. మరికొందరు ఆమె ట్రెడిషనల్ లుక్ కి అలవాటు పడడడంతో.. స్విమ్ సూట్ లో చూసి ట్రోల్ చేయడం మొదలు పెట్టారు. ఇలాంటి ట్రోలర్స్ కి సాయి పల్లవి అభిమానులు గట్టిగా బదులిచ్చారు. బీచ్‌లో స్విమ్ సూట్ ధరించడం చాలా సాధారణమని, అది ఆమె వ్యక్తిగత స్వేచ్ఛ అని అన్నారు. అలాగే సినిమాల్లో పాత్రలు వేరు, నిజ జీవితం వేరని గట్టిగా కౌంటర్ ఇచ్చారు. . సాయి పల్లవి తన ప్రొఫెషనల్ లైఫ్ అండ్ పర్సనల్ లైఫ్ మధ్య సరిగ్గా బ్యాలెన్స్ చేస్తారని, ఆమెపై అనవసరమైన విమర్శలు చేయడం సరికాదని అభిమానులు వాదించారు. మొత్తానికి సాయిపల్లవి బికినీలో ఉన్నట్లు వైరల్ అయిన ఫోటోలు నిజం కాదని తెలుస్తోంది.

# ఓజీ ప్రియాంక కెరీర్ ను మలుపు తిప్పుతుందా?

హీరోయిన్లకు అందమొక్కటే సక్సెస్ ను అందించదు. ఆ సక్సెస్ కోసం ఎంతో కష్టపడాల్సి వస్తుంది. అందంతో పాటూ, తెలివి, నటన అన్నింటికంటే ముఖ్యమైనది సరైన కథలను ఎంపిక చేసుకోవడం. ఇవన్నీ సక్సెస్ కు మెయిన్ ఫార్ములాస్ . ఈ ఫార్ములాస్ వల్లే ఎంతో మంది హీరోయిన్లు కెరీర్లో సూపర్ సక్సెస్ అవగా, మరికొందరు అందం, ప్రతిభ ఉండి కూడా వెనుకబడి పోతున్నారు.అందులో ప్రియాంక అరుళ్ మోహన్ ఒకరు. తన అందంతో ఎంతో మంది యూత్ ను ఎట్రాక్ట్ చేసి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను ఏర్పరచుకున్నారు ప్రియాంక. ఆన్ స్క్రీన్ మాత్రమే కాకుండా ఆమె ఆఫ్ లైన్ లో కూడా ప్రియాంక ఉండే విధానం, ప్రవర్తించే తీరు చాలా మందిని మెప్పించి, ఆమెకు ఎక్కువ మందిని దగ్గరకు చేసింది. అయితే ఎంత అందమున్నా, ఫ్యాన్స్ ఉన్నా ప్రియాంకకు సక్సెస్ రేట్ చాలా తక్కువనేది ఒప్పుకోవాల్సిన వాస్తవం.అలాంటి ప్రియాంకకు ఇప్పుడు ఓ భారీ అవకాశం ఓజి రూపంలో దక్కింది. ఇప్పటివరకు టాలీవుడ్ లో మిడ్ రేంజ్ సినిమాల్లోనే నటించిన ప్రియాంకకు ఓజి సినిమానే మొదటి భారీ బడ్జెట్ సినిమా. అందులోనూ ఆమె పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన జోడీగా నటించడమంటే ప్రియాంకకు అది గోల్డెన్ ఛాన్సే. ఓజిలో ఓజాస్ గంభీర భార్య కన్మణి పాత్రలో ప్రియాంక కనిపించనున్నారు. సినిమాలో ఆమె క్యారెక్టర్ నిడివి మరీ ఎక్కువగా ఉండకపోయినా సినిమాలో తన క్యారెక్టర్ చాలా కీలకమని ప్రియాంక మొదటి నుంచే చెప్పకుంటూ వస్తున్నారు. పైగా ట్రైలర్ చూశాక ఆ విషయం నిజమని కూడా అర్థమైంది. సినిమాకు ఎంతో కీలకమైన ఫ్యామిలీ డ్రామాలో ప్రియాంక క్యారెక్టర్ కీలకంగా ఉంటుందని, తన క్యారెక్టరే సినిమాను మలుపు తిప్పుతుందని ఇప్పటికే ప్రియాంక చెప్పారు. అందుకే ఓజి సినిమా తన కెరీర్ ను మలుపు తిప్పే టర్నింగ్ పాయింట్ అవుతుందని ప్రియాంక ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఓజి సినిమా హిట్టై తన క్యారెక్టర్ కు మంచి మార్కులు పడితే మాత్రం ప్రియాంకకు మరిన్ని స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్సులు దక్కే అవకాశముంది.



# వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా**







**గుడిహత్నూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ ఆసుపత్రులోని వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. అనారోగ్య బారిన పడిన మా తల్లిదండ్రులను రిమ్స్ లోనే వైద్య చికిత్సలు చేయించడం జరిగిందనీ, తనకు సైతం కాళ్ళు నొప్పి ఉండడంతో రిమ్స్‌లోనే వైద్యం చేయించుకోవడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు తెలియజేశారు. గుడిహత్నూర్ మండలంలోని తోషం గ్రామంలో మదన్ గిత్తే, జైదేవి మెడికల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరంను ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిపుణులైన వైద్యులచే అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు బీపీ, షుగర్, వైరల్ జ్వరాల పరీక్షలు, రక్త పరీక్షలు, స్కానింగ్ సదుపాయం, అవసరమైన మం దుల ఉచిత పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే వైద్యంపై పూర్తిస్థాయి లో నమ్మకం కల్గి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్, తహశీల్దార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## వరద బాధితులను ఆదుకుంటాం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకునేందుకు లయన్స్ క్లబ్ ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ రాజర్షి న్నారు. ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. వర్షాలతో నష్టపోయిన బాధితులకు లయన్స్ క్లబ్ ఆదిలాబాద్ కింగ్స్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా నిత్యావసరల సరకులతోపాటు పలు సామగ్రిని అందించారు. మరింత మంది దాతలు ముందుకొచ్చి బాధితులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున కూడా బాధితులను ఆదుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సింహరాజు కోదండరాం, మోర బద్రేశం, చంద్రప్రకాష్, వాసుదేవరెడ్డి, వెంకట్, రామాకాంత్, చంద్రమోహన్, సురేష్ బాబు, బండారి దేవన్న పాల్గొన్నారు.

## ఆయూష్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**డీఎంహెచ్ వో సీతారాం**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ఆయూష్ వైద్య సేవలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని డీఎంహెచ్ ఓ సీతారాం అన్నారు. 10 జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పుర స్కరించుకొని మంగళవారం ఆసిఫాబాద్ పట్టణంలోని సందీప్ నగర్ ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అంతకుముందు కాళ్లు, కీళ్లనొప్పులు, అర్షమొలలు, హైబీపీ, అసీడీటీ, అజీర్తి, మలబద్ధకం, కీడ్నీలో రాళ్లు, జలుబు, దగ్గు, దమ్ము మొదలైన దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఆయూష్ వైద్యులు ఉచితంగా సేవలు అందించారు.

## గిరిజన తండా నుంచి ఏజీపీగా ఎంపిక



**జన్నారం, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** మంగళవారం జన్నారం మండల కేంద్రంలో, మారుమూల గిరిజన తండా నుంచి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా నియమితులైన బానావత్ సంతోష్ ను ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, లంబాడ హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లంబాడ హక్కుల పోరాట సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, పేద ప్రజలకు ప్రభుత్వం తరపున న్యాయ సహాయం అందించాలని ఏజీపీ సంతోష్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్లకు జీతాలు ఇవ్వాలి

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్**



**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విధులు నిర్వహిస్తున్న సుమారు 1,650 మంది గెస్ట్ లెక్చరర్లకు గత 10 నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని, ప్రభుత్వం వెంటనే జీతాలు విడుదల చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కాగజ్నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ గెస్ట్ లెక్చరర్లు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలుగాలికి వదిలి కమీషన్లు వచ్చే రంగాలపైనే దృష్టి సారిస్తున్నారని విమర్శించారు. విద్యాశాఖను కావాలనే తన వద్ద ఉంచుకున్నానని చెప్పిన రేవంత్ విద్యార్థుల బాగోగుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నార ని ఆయన మండిపడ్డారు. అజీమ్ ప్రేమ్జీ స్కాలర్షిప్‌పై ఆయన విద్యార్థులకు అవగాహ న కల్పించారు. ప్రతి అర్హత కలిగిన డిగ్రీ విద్యార్థికి వార్షికంగా రూ.30,000 స్కాలర్షిప్ లభిస్తుంది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిగ్రీ కళాశాలలో తలెత్తుతున్న సమస్యలు, పుస్తకాల సరఫరా ఆలస్యం తదితర అంశాలపై విద్యార్థుల నుంచి తెలుసుకున్నారు. కాగజ్నగర్ మండలానికి చెందిన విద్యార్థి ప్రవీణ్ టీఎస్ సీపీజీఈటీలో రాష్ట్ర స్థాయిలో 63వ ర్యాంకు సాధించినందుకు అభినందించారు. ఇటీవల సిర్పూర్ పేపర్ మిల్లులో జరిగిన ప్రమాదంలో కార్మికుడు భాస్కర్ మృతి చెందడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిగాచీ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారం మాదిరిగానే భాస్కర్ కుటుంబానికి కూడా పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యం ఎందుకు స్పందించట్లదని ప్రశ్నించారు. లేబర్ శాఖ అధికారులు, ఇండస్ట్రీస్ శాఖ ఎందుకు విచారణ జరపడం లేదని నిలదీశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు, సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు ముస్తాఫిజ్, మనోహర్, అమాన్, శోభన్, నాజిమ్, ఓదేలు పాల్గొన్నారు.




## వేతనాలు చెల్లించాలి

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** మూడు నెలలు నుంచి వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే వేతనాలు విడుదల చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయంలో మం గళవారం వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు విలాస్, జె.విలాల్, ప్రశాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**కెరమెరి:** గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రత్నకుమారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద పండగ అయిన దసరా పండగకి సైతం వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అనీల్, భుజంగ్‌రావు, స్వామి, సంతోష్, రాజు, విజయ్, భీంరావు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 41 మందికి పరీక్షలు నిర్వహించగా, 17 మందికి ఆపరేషన్లు అవసరమని నిర్వాహకులు తెలిపారు. ప్రతి మంగళవారం కంటి పరీక్షలు జరుగుతాయని, కంటి శుక్లాలు, చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే, ఫౌండేషన్ అధ్యక్షుడు పాల్వాయి హరీష్ బాబు సూచించారు.

## మెగా జాబ్ మేళా విజయవంతం

**మందమర్రి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ కథోలికా మెత్రాసన, డాన్ బాస్కో ఆధ్వర్యంలో చేపట్టిన మెగా జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన ఉద్దేశంతో కార్మెల్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ మెగా జాబ్ మేళాకు దాదాపు 400కు పైగా అభ్యర్థులు పాల్గొనగా 210మంది ఎంపికయ్యారు. 60మందికి నియామాక పత్రాలు అందజేశారు. ఇందులో ప్రసిద్ధి చెందిన 22 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో 27 సీసీఐ కేంద్రాలు

## ఏర్పాట్లపై నేడు సమీక్షా సమావేశం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)** జిల్లాలో పత్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు సీసీఐ 27 కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఆయా కేంద్రాల్లో ఏర్పాట్లు చేయలంటూ ఉమ్మడి జిల్లాలోని మార్కెట్ అధికారులకు ప్రభుత్వం సమాచారం ఇచ్చింది. జిల్లాలో గతేడాది 24 కొనుగోలు కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేసిన సీసీఐ మరో మూడు కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేస్తోంది. మార్గదర్శకాలు, కేంద్రాల ఏర్పాటు, సౌకర్యాలు, తదితర వాటిపై ఈ నెల 24న ఆదిలాబాద్‌లో సమావేశం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 18 మార్కెట్ యార్డులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే మార్కెట్లో తక్కువ ధర ఉంటే సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తుంది. ఎక్కువ ధర ఉంటే సీసీఐ అవసరం ఉండదు. రైతులు నేరుగా వ్యాపారులకే విక్రయిస్తారు. విపణిలో తక్కువ ధర ఉండి, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ ధర ఉంటే క్రయవిక్రయాల్లో అక్రమాలు చోటు చేసుకుంటాయి. బినామీల పేరున విక్రయాలు జరిగాయనే ఫిర్యాదులతో గతేడాది ఆదిలాబాద్ మార్కెట్ కార్యదర్శి, వ్యవసాయాధికారి సస్పెండ్ అయ్యారు. ఈ ఏడాది మరింత పక్కాగా పత్తి క్రయ విక్రయాలను జరపాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు అందడంతో అధికారులు కసరత్తు చేస్తున్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు కుమురంభీం జిల్లా రెబ్బెనలో కొండపల్లి, వాంకిడి, ఆసిఫాబాద్‌లో రెండు కేంద్రాలు, జైనూర్, కాగజ్‌నగర్, సిర్పూరు(టి), కౌటాలలో కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఆదిలాబాద్ మార్కెట్ పరిధిలో రెండు కేంద్రాలు, ఇచ్చోడ, గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, బేల, బోథ్, పొచ్చెర, నేరడిగొండ, సొనాలలో పత్తి కొనుగోళు జరగనున్నాయి. మంచిర్యాల జిల్లాలో లక్షెట్టిపేట, చెన్నూరు, తాండూరు, కన్నెపల్లిలో నిర్మల్ జిల్లాలో బైంసా, నిర్మల్, సారంగపూర్, కుభీర్‌లో కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయనున్నారు.

# పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల విద్యాధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్లతో ప్రధాన మంత్రి పోషణ్ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని, వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాలోని 747 పాఠశాలలో చదువుతున్న 34 వేల 818 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం క్రింద మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతో పాటు రోజు విడిచి రోజు కోడి గుడ్డు అందించడం జరుగుతుందని తెలిపారు. 1 నుండి 8వ తరగతి విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజన పథకం చెల్లింపులు జూలై - 2025 వరకు జరిగాయని, మిగతా పెండింగ్ లో ఉన్న బిల్లులు త్వరలోనే చెల్లించడం జరుగుతుందని, పథకానికి సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 78 శాతం విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం కింద లబ్ధి పొందుతున్నారని, 100 శాతం విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 11 శాతం శాతం పాఠశాలలలో మాత్రమే కిచెన్ గార్డెన్స్ అందుబాటులో ఉన్నాయని, పాఠశాలలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో కిచెన్ గార్డెన్స్ (స్కూల్ న్యూట్రిషన్ గార్డెన్) ఏర్పాటు చేసేలా కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకం సంబంధిత రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారాన్ని వేడి వేడిగా విద్యార్థులకు అందించాలని తెలిపారు.



జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తమ పరిధిలోని పాఠశాలను సందర్శిస్తూ మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణపై పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వంటశాల, ప్రహరీ గోడల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు తరచుగా వైద్య పరీక్షలు చేయాలని, ఎత్తు, బరువు, కొలతలు సేకరించి స్టూడెంట్ హెల్త్ కార్డు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వంట మనుషులు, సహాయకులు వంట చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వంట చేయడానికి నాణ్యమైన సామాగ్రి, తాజా కూరగాయలను వినియోగించాలని తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వడ్డించే ఆహారం నాణ్యత, పోషక ప్రమాణాలను పరీక్షించాలని తెలిపారు. జిల్లాలో భవిత సెంటర్లు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, బెల్లంపల్లి అకాడమీ బ్లాక్ సంబంధించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థినుల సంఖ్య పెంపొందించాలని, కావలసిన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. కె.జి.బి.వి.లు, ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, విద్యార్థులు తెలుగు ఖచ్చితంగా నేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొత్తగా నియమించబడిన ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.

# ఎస్పీఎంలో స్థానిక యువతకే ఉద్యోగాలు కల్పించాలి




**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక యువతకు పరిశ్రమల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎస్పీఎం కంపెనీలో ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకురావడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టీకానంద్, కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు లేకపోవడంతో యు వత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, ఉన్న ఒక్క పరిశ్రమ ఎస్పీఎం కంపెనీ కూడా స్థానిక యువతకు ఉద్యోగ అవ కాశాలు కల్పించకుండా బయట రాష్ట్రాల నుంచి వర్కర్లను తీసుకొస్తుండటం బాధాకరం అని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు స్పందించి యాజమాన్యంతో చర్చించి, స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# రైతుల కష్టం పందుల పాలు



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

పంటలపై అడవి పందులు దండయాత్ర చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా చేరి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. కొద్ది రోజులైతే పంట చేతికొస్తుందని ఆశగా ఎదురు చూస్తున్న రైతులకు పందులు కన్నీరు మిగుల్చుతున్నాయి. ఆసిఫాబాద్? జిల్లాలోని అడవికి సమీపంలో ఉన్న గ్రామాల్లో పందుల బెడద విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా కోత, కాత దశలో ఉన్న పంటలపై పందులు ఇష్టమొచ్చినట్లు దాడి చేసి ధ్వంసం చేస్తున్నాయి. దీంతో వాటిని అరికట్టేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రతి ఏటా సెప్టెంబర్, అక్టోబర్ నెలలో పత్తి కాత దశలో ఉంటుంది. మినుములు, పెసర్లు, సోయా, పప్పు పంటలు కోత దశలో ఉంటాయి. అయితే, మరికొద్ది రోజుల్లో పంట చేతికొస్తుందని రైతులు ఆశతో ఉంటే.. వారి ఆశలను పందులు అడియాశలు చేస్తున్నాయి. చేతికందే సీజన్?లో అడవి పందులు పంటలపై దాడి చేసి రైతులకు తీవ్ర నష్టం కల్గిస్తున్నాయి. గత నెల రోజులుగా జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో అడవి పందుల బెడద విపరీతంగా పెరిగిపోయింది. కోత దశలో ఉన్న మినుములు, పెసర్ల పంటలపై దాడి చేసి నాశనం చేస్తున్నాయి. కాయదశలో ఉన్న పత్తి చేన్లపై దండెత్తుతుండడంతో కొమ్మలు విరుగుతూ, కాయలు రాలిపోతున్నాయి. కాయలను తినడం కంటే పంటల్లో కలియ తిరుగుతూ నాశనం చేయడమే ఎక్కువ అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పత్తి పంటను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. కుభీర్ మండలంలోని హల్దా గ్రామానికి చెందిన సాయన్న అనే రైతుకు చెందిన మొక్కజొన్న పంటను అడవి పందులు ధ్వంసం చేశాయి. సాయన్న నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేయగా.. చేతికి అందివస్తున్న పంటను అడవి పందులు ధ్వంసం చేసి తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశాడు.

**మొక్కజొన్న వేయాలంటేనే భయపడుతున్న రైతులు..**

ఏజెన్సీలో ఆదివాసీ రైతులు గతంలో గ్రామాల చుట్టూ మొక్కజొన్న ఎక్కువగా సాగు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. అడవి పందుల బెడదతో రైతులు మొక్కజొన్న పంట వేసేందుకు ముందుకు రావడం లేదు.



## నిర్మల్ జిల్లాలో భారీ వర్షం

**నిర్మల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం ఆయా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సుమారు గంటసేపు వర్షం కురవడంతో పట్టణంలోని రోడ్లపై వరద నీరు ప్రవహించింది. సోన్, మామడ, లక్ష్మణ్‌చందా దిలావర్‌పూర్, బైంసా, సారంగాపూర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు బాసర గోదావరి వద్ద నది ఉధృతంగా ప్రవహించడంతో బ్యాక్ వాటర్‌తో మరోసారి పంట పొలాలు ముంపునకు గురవుతున్నట్లు రైతులు తెలిపారు. స్వర్ణ ప్రాజెక్టుకు వరదరావడంతో రెండు గేట్లు, కడెం ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి విడుదల విడుదల చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి ఉషు పోటీలకు ఎంపిక



**మంచిర్యాల, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాలలోని సాధన గ్రీన్ కిడ్స్ పాఠశాల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-17, అండర్-19 వుషు బాలుర, బాలికల ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. ఎస్జిఎఫ్ కార్యదర్శి యాకుబ్, బాబు రావు, శ్రీధర్, శివ మహేష్ ఈ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో 70 మందికిపైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25 నుండి 27 తేదీల వరకు మహబూబాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

## నల్లబ్యాడ్జీలతో వైద్యుల నిరసన



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ తెలంగాణ టీచింగ్ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేష న్ ఆధ్వర్యంలో జీజీహెచ్ ఆసుపత్రి వద్ద మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరిం చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వైద్య వృత్తిపై గౌరవంతో మెలగాల్సిన సమాజంలో ఇలాంటి దాడులు జరగ డం దురదృష్టకరమన్నారు. పోలీసులు నిష్పక్షపాతం గా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## బాసరకు ప్రత్యేక బస్సులు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**



ఆర్టీసీ వినూత్న కార్యక్రమాలతో పలు పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆదిలాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్ తెలిపారు. శరన్నవరాత్రుల్లో భాగంగా ఈ నెల 29న మూల నక్షత్రం సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిపోల నుంచి బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. 30 మంది ఒకేచోట గుంపుగా ఉంటే బస్సును బుక్ చేసుకోవచ్చని ఆయన సూచించారు.



## లాభాల్లో వాటా చెల్లించాలి

**రెబ్బెన, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

సింగరేణి బొగ్గు సంస్థ ద్వారా ప్రకటించిన లాభాల్లో అర్హులైన లారీ డ్రైవర్లు, క్లీనర్లకు రూ.5,500 లాభాల వాటా వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన డ్రైవర్లతో కలిసి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఉపేందర్ మాట్లాడుతూ గతంలో సింగరేణి యా జమాన్యం నిర్లక్ష్యం కారణంగా అనేక మంది అర్హులు లాభాల్లో వాటా విరమించబడిన విషయాన్ని గుర్తు చేశారు.

## పసుపు సాగుపై అవగాహన

**దిలావర్‌పూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని చైతన్య స్త్రీశక్తి భవనంలో పసుపు నాణ్యతపై దిలావర్‌పూర్, నర్సాపూర్, లోకేశ్వరం, కుంటాల మండలాల రైతులకు సరస్వతి పార్మర్ ప్రొడ్యూసర్ కాంపెనీ బోర్డు అఫ్ డైరెక్టర్లకు, స్పైస్ బోర్డు అఫ్ ఇండియా, నాశముక్తి భారత్ అభియాన్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ పద్ధతిలో పసుపు పంట సాగు విధానం గురించి, వేపాకు, వేపకాయలతో వేపకషాయం ఏ విధంగా తయారు చేయాలని అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని, భూసార పరీక్షలు చేసే మిషన్ అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డీఆర్డీఏ ఐకేపీ డీపీఎం శోభారాణి, స్పైస్ బోర్డ్ డీడీ సుందరష్, ఎన్ఎస్-ఎస్ పీ రీజినల్ కోఆర్డినేటర్ ఉపేందర్ రెడ్డి, సరస్వతి మహిళా రైతుల కంపెనీ చైర్మన్ సుజాత, ఐకేపీ ఏపీఎంలో బోసు, అర్జుభాయి రైతులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొడితే కఠిన చర్యలు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

మత విద్వేషాలను రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జందాపూర్ గ్రామం నందు ప్రమాదవశాత్తు వాహనంతో జరిగిన ఘటనపై నిందితురాలిపై రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి తెలిపారు. ఈ సంఘటనపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా నందు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన, వాట్సాప్ నందు షేర్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, వాట్సప్ అడ్మిన్లు విషయాన్ని గమనిస్తూ ఉండాలని ఎలాంటి విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించేలా ఉండే వారి సందేశాలను వెంటనే తొలగించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటూ వారి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళపై శాఖాపరమైన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. మహిళకు సంబంధించినటువంటి వీడియోలను ఎటువంటి వాట్సప్ గ్రూపులను ఫార్వర్డ్ చేయకుండా ఉండాలని, ఇతర మతాలను కించపరిచేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల సంయమనం పాటించాలని ఎలాంటి పుకార్లను వదంతులను నమ్మకుండా ఉండాలని సూచించారు. ఫార్వర్డ్ మెసేజ్లు ఆధారంగా జందాపూర్‌కి వెళ్లి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఉన్నటువంటి వారిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.


ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి



## లారీ బైక్ ఢీకొని ఒకరి మృతి

**మరొకరి పరిస్థితి విషమం**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పెద్ద వాగు సమీపంలోని లారీ బైక్ ఢీకొని కాగజ్ నగర్ పట్టణానికి చెందిన అజీజ్ మృతి చెందగా అతని సోదరుడు అష్రఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి తన బైక్‌పై కాగజ్‌నగర్ వెళ్తున్న క్రమంలో వెనుక నుంచి లారీ వచ్చి ఢీకొనడంతో అజీజ్ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలతో ఉన్న అతని సోదరుడు అష్రఫ్‌ను స్థానికులు గమనించి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి కాగజ్‌నగర్ హాస్పిటల్ తరలించారు. ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## పంట పొలాల్లో వ్యక్తి శవం



**ఖానాపూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ గాంధీనగర్ శివారు పంట పొలాల్లో వ్యక్తి షవం లభ్యమైనట్లు ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాయిడ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి గాంధీనగర్ శివారులో పంట పొలాల్లో కుళ్లిపోయిన వ్యక్తి శవం ఉందని సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఎస్ఐ రాహుల్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకోగా మృతుని పేరు కత్తెరపాక శ్రీనివాస్(45) ఇతనికి కుటుంబం, భార్య పిల్లలు ఎవరూ లేకపో వడంతో, గాంధీనగర్, ఖానాపూర్ టౌన్‌లో భిక్షాటన చేస్తూ తిరిగేవాడని గత ఐదు రోజులుగా ఈ వ్యక్తి ఎక్కడ కనిపించకపోవడంతో, స్థానికులు పొలం పనులకు వెళ్లందగా దుర్వాసన రావడంతో అక్కడ శవం ఉందని పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వ్యక్తి మతిస్థిమితం సరిగా లేకపోవడం వలన, ఆరోగ్య సమస్యల వలన చనిపోయి ఉండవచ్చని అతని కుటుంబ సభ్యులు బంధువులు తెలిపినట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇంటిపై పడిన పిడుగు

**నిర్మల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ముతాపూర్ రవి అనే ఇంటిపై మంగళవారం మధ్యాహ్నం పిడుగుపడింది. మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో గంటసేపు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురువగా అదే సమయంలో ఇంటి గోడకు పిడుగు కొట్టడంతో రెండు పిల్లర్లు దెబ్బతిన్నాయి. ఒక్కసారిగా శబ్దం రావడంతో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. తరువాత చూస్తే పిడుగు పడినట్లు నిర్ధారించుకొని ఊపిరి పీల్చుకున్నారు.



## సేంద్రియ వ్యవసాయంలో శిక్షణ



**జైనూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

పీఎం శ్రీ తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు సేంద్రియ వ్యవసాయంలో శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్న ప్రధానోపాధ్యాయులు వెంకటమిట్ట అన్నారు. మంగళవారం సిర్పూర్ - యు మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు వ్యవసాయ వృత్తి విద్యా శిక్షణ నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా మండల కేంద్రంలోని రాఘాపూర్ లో ఉన్న చేతన ఆర్గానిక్ సంస్థ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ రీజనల్ మేనేజర్ ధాసండ్ల ప్రభాకర్, సిబ్బంది ఈ శిక్షణకు సహాయ సహకారాలు అందించారు. విద్యార్థులు చాలా ఆసక్తితో నేర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న పాఠశాల వృత్తి విద్యా ఉపాధ్యాయులు రాహుల్ , చేతన ఆర్గానిక్ సంస్థ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహిస్తూ, విద్యార్థులకి చక్కని శిక్షణ అందిస్తారన్నారు. విద్యార్థులకు ఈ శిక్షణ భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉద్దేశం అన్నారు.



## విద్యార్థి ఆత్మహత్య

**ఖానాపూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

తండ్రితో గొడ వపడి కుమారుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని బీర్నందికి చెందిన కొండవీని రాజేందర్ కుమా రుడు శ్రావణ్ (17) నిర్మల్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం పొలంలో యూరియా వేసేందుకు బస్తా తీసుకురమ్మని చెప్పగా నిరాకరించడంతో పాటు తండ్రితో గొడవపడ్డాడు. చేసేదేంలేక తల్లిదండ్రులు పొలం వద్దకు వెళ్లిపోయారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలుడు సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకున్నాడు. గమనించిన అతని తమ్ముడు సాత్విక్ స్థానికుల సాయంతో కిందికి దించి పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన

**మంచిర్యాల, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

అక్రమంగా తమ భూమి కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఓ కుటుంబం మంగళవారం జిల్లా కేంద్రంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపింది. మ్యాదరివాడకు చెందిన బొలిశెట్టి మల్లక్కకు ఇద్దరు కుమారులు మహేశ్, రాజేశ్ ఉన్నారు. మల్లక్క మూగ, రాజేశ్ మానసిక పరిస్థితి బాగోలేదు. మల్లక్క, రాజేశ్ పేరుమీద హాజీపూర్ మండలం దొనబండ శివారులో, సబ్బపల్లి శివారులో 4 ఎకరాల 17 గుంటల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని మంచిర్యాలకు చెందిన బొలిషెట్టి సావిత్రి, ముధం శ్రీలత అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మహేష్ ఈ విషయాన్ని స్థానిక తహసీల్దారు, కలెక్టర్, హాజీపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆరు నెలలుగా పట్టించుకోవపోవడంతో మహేష్, అతని భార్య కీర్తన, కుమారుడు చంద్రశేఖర్ కలిసి వాటర్‌ట్యాంకు ఎక్కారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో కిందకుదిగారు.



## విద్యుత్ ఉచ్చుకు ఒకరు బలి

**ఆలస్యంగా వెలుగులోకి ఘటన - నేడు రీ పోస్టుమార్టం**

**ఇచ్చోడ, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన బావోజిపేట్‌లో పంట రక్షణకోసం రైతు పెట్టిన విద్యుత్ ఉచ్చుకు తాకి అదే గ్రామానికి చెందిన మండాడి రంబు (50) మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన చిక్రం పాండు అడవి జంతువుల బారి నుంచి తన పంటను రక్షించుకునేందుకు శనివారం విద్యుత్ ఉచ్చులను అమర్చాడు. అటుగా వెళ్లిన పక్క పొలం రైతు రంబుకు విద్యుత్ తీగలు తగలడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. విషయం బయటకు రాకుండా గ్రామానికి చెందిన కొంతమంది మరుసటి రోజు శవాన్ని పూడ్చివేశారు. మృతుని సమీప బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్సై పురుషోత్తం మంగళవారం గ్రామంలో విచారణ జరిపారు. మృతదేహాన్ని పూడ్చిపెట్టిన స్థలాన్ని పరిశీలించారు. బుధవారం మృతదేహాన్ని బయటకుతీసి రీపోస్టుమార్టం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## పత్తి పొలంలో గంజాయి సాగు



**కెరమెరి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం ఇందాపూర్ గ్రామ శివారులో వడై పోశెట్టి (48) తన పత్తి పొలంలో 130 గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు మంగళవారం సమాచారం అందింది. కెరమేరి ఎస్సై మధుకర్ దాడులు నిర్వహించి, గంజాయి మొక్కలను గుర్తించి నిందితుడిపై కేసు నమోదు చేశారు. గంజాయి సాగు చట్టరీత్యా నేరమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## పంచాయతీ కార్యదర్శిపై కేసు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

నిర్లక్ష్యంగా వాహనం నడపడమే కాకుండా బతుకమ్మ గద్దెను కారుతో ఢీ కొట్టిన ఆదిలాబాద్ రూరల్ మండలంలోని జందాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి సుల్తానా బేగంపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐ ఫణిధర్ తెలిపారు. సమావేశంలో ఎస్సై విష్ణువర్ధన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా స్వాధీనం

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

మంగళవారం కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ రవి, చింతలమానేపల్లి మండలం బాబాపూర్ గ్రామానికి నాటు సారా రవాణా చేస్తున్న వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీలో 10 లీటర్ల నాటు సారా, ఒక టీవీఎస్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. జాజులగూడ గ్రామంలో కేసు నమోదు చేసి, ఎస్ఐ పి. లోభానంద్, ఐ.సురేష్ సహా సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.



# ఐటిడిఎ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 15 కోట్లు మంజూరు



**ఉట్నూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

శిథిలావస్తకు చేరిన ఉట్నూర్ ఐటిడిఎ కార్యాలయ భవన పునర్నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశారు. ప్రభుత్వం ప్రతిపాదనలు ఆమోదించి ఐటిడిఎ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 15కోట్లు మంజూరు చేస్తు పరిపాలన మంజూరి జారీ చేసింది. నాలుగు దశబ్దాలా క్రితం నిర్మించిన ఐటిడిఎ కార్యాలయ భవనం శిథిలావస్తకు చేరడంతో ఇబ్బందులు ఎదురుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని గిరిజనుల సంక్షేమం కోసం ఐటిడిఎ ద్వారా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయి.కార్యాలయానికి కొత్త భవన నిర్మానికి నిధులు మంజూరు చేయించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కృషిపై హర్షం వ్యక్తం అవుతుంది.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కృషితో ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు విడుదల అవుతున్నాయి. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా రోడ్లు, భవనాలు, విద్య, వైద్యం మెరుగు పర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నారు.అభివృద్ధికి నిధులు తీసుకోరావడం లోసఫలీకృతులులాతున్నారు. ఇప్పటికే రవాణా, విద్య, వైద్య సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ గిరిజన భవనాలకు అదనపు సదుపాయాలు కల్పించేందుకు ఉట్నూర్ లోని గిరిజన భవన్ లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 50లక్షలు, నిర్మల్ లోని గిరిజన భవన్ కు రూ. 50 లక్షలు మంజూరు చేయించారు.

## ఏజెన్సీ ప్రాంతంలోని దళితులకు హక్కులు కల్పించాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**ఉట్నూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

నిరంతర పోరాట ఫలితం గా హక్కుల సాధన సాధ్యమవుతుందని మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని హెచ్ కే జి ఎన్ ఫంక్షన్ హాల్ లో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం వక్తలు అభిప్రాయ పడ్డారు. సమావేశంలో రాష్ట్ర జేఏసీ కో కన్వీనర్ బొమ్మెర శ్రీనివాస్ ,గోడ రమేష్ , సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఏజెన్సీలో దళితులు దశాబ్దాలుగా ఎలాంటి హక్కులు లేకుండా కేవలం ఓటు వేయడానికి మాత్రమే పరిమితం అయ్యారని వాపోయారు. సాగు భూమి, ఇండ్ల భూములకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేసారు.ఏజెన్సీ లో దళితులను నాన్ ట్రైబల్ సరసన కట్టొద్దని తాము సామాజిక, ఆర్థిక, సాంఘిక రాజకీయ అంశాల్లో అన్నింటిలో ట్రైబల్స్ కన్నా వెనకబడి ఉన్నామని వక్తలు పేర్కొన్నారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అచ్యుత రమేష్ బాబు మాట్లాడుతూ ఏజెన్సీ దళిత సమస్యలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు, బి ఆర్ ఎస్ నాయకులు కొమ్ము విజయ్ పార్టీ ఇంచార్జి ద్వారా ఏజెన్సీ సమస్యలపై ఉద్యమం చేస్తామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి దళితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు, షెడ్యూల్డ్ క్యాస్ట్ పోరాట హక్కుల జేఏసీ ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ గా కాటం రమేష్, జిల్లా కో కన్వీనర్గా కాంబ్లె ప్రజ్ఞశీల్, సంతోష్ మానే, జాడి వెంకటేష్ నేత, కాంబ్లె భగవాన్, కాంబ్లె నరహరి, రాజవర్ధన్ మాస్కె, రాందాస్ జాడవ్,భీమ్ దాస్ కాంబ్లె,సంతపురి రాజేశ్వర్లను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీలో నర్సింగ్ మోర్,సుభాష్ బొంకంటి,కొమ్ము విజయ్, నాగోరావ్ ఝాడేలను ఎన్నుకొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

■ రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలి ■ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ ■ అంకోలి పీహెచ్‌సీలో విస్తృత తనిఖీలు

విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో స్వస్థ నారి స్వసక్త పరివార్ అభియాన్, ఇతర ఆరోగ్య కార్యక్రమాలు సక్ర మంగా అమలు అయ్యేలా ప్రత్యేకంగా దృష్టి సారించాలని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న అన్ని గదులను పరిశీలించారు. ల్యాబ్‌లో ఎలాంటి పరీక్షలు చేస్తున్నారు... రోజుకు ఎంత మందికి రక్త పరీక్షలు చేస్తున్నారని అరా తీశారు. ఫార్మసి కి సంబంధించిన ఎన్ని రకాల మందులు మీకు అందుబాటులో ఉన్నాయి. రోగులకు అన్ని రకాల మం దులు సరిపోతున్నాయా అనే అంశాలను ఫార్మసిస్టుని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ఫీల్డ్‌లో ఎలాంటి సేవలు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రసూ తి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో అమలులో ఉన్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించి, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. పి.హెచ్.సిలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ సాధన, జిల్లా మలేరియా అధికారి, డాక్టర్ శ్రీధర్, అంకోలి వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.



## బ్రహ్మాచారిణీగా సరస్వతీ అమ్మవారు

**ముథోల్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

బాసర పుణ్యక్షేత్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రెండవ రోజు అమ్మవారు బ్రహ్మాచారిణీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లని చీర దాల్చి, కుడి చేతిలో జప మాల,ఎడమ చేతిలో కమండలం ధరించి బ్రహ్మాచారిణీ దేవిగా దర్శనమిచ్చింది. ఆలయ వేద పండితులు అర్చకులు అమ్మవారికి విశేష కుంకుమార్చన పూజ,హారతి నిర్వహించి నైవేద్యంగా పులిహోర నుసమర్పించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర నుండి వచ్చిన భక్తులు గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవార్లను దర్శించుకొని తమ చిన్నారులకు ఆలయ సన్నిధిలోని అక్షరాబ్యాస మండపలలో అర్చకుల వేద మంత్రాలతో అక్షరాబ్యాస పూజలు జరిపించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి అన్నదాన సత్రంలో అమ్మవారి ప్రసాధాన్ని స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

## ఉట్నూర్ కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి

**ఉట్నూర్, సెప్టెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టును మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మౌనికతో పాటు బార్ ఆసోసియేషన్ న్యాయవాదులు ప్రధాన న్యాయమూర్తికి పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి కోర్టులోని వివిధ విభాగాలను పరిశీలించారు. కోర్టులో సమస్యల గురించి జడ్జి మౌనికను న్యాయవాదులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పి. మౌనిక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. బాపురెడ్డి ఉపాధ్యక్షుడు బానోత్ జగన్ నాయక్ ప్రధాన కార్యదర్శి బి. జైవంత్ రావు కోశాధికారి శ్రీనివాస్ న్యాయవాదులు గిరి, కుడెల్లి అశోక్ నాతరి రాజు, చంద్రమౌళి విశాల్ జాదవ్ వినోద్ లక్ష్మినారాయణ భాస్కర్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

